RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:88 MONDAY ,SEPTEMBER 07,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :88 సోమవారం, సెప్టెంబర్ 07, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు

### జాబితా విడుదల చేసిన కేంద్రం



2

● దేశంలోని 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల నియామకం ● సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్రం ఆమోదం ● వివిధ హైకోర్టులలో పనిచేస్తున్న న్యాయమూర్తులకు సీజేలుగా పదోన్నతి ● పాట్నా హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ వల్లూరి కామేశ్వరరావు నియామకం ● ఈ నియామకాలను ప్రకటించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ● దేశంలోని న్యాయవ్యవస్థలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీంకోర్టు కొలీజియం

## అవసరమైతే పాదయాత్ర చేస్తా

లక్ష మందితో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను సందర్శిస్తాం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..!



తెలంగాణ పత్రిక హైదరాబాద్: శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ వేదికగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం మిగతా2లో

## 400 ఏళ్ల బేగం బజార్ చరిత్ర తెలుసా?

ఒక్కనాడు ఏనుగుల ఇల్లు కానీ ఇప్పుడు అతిపెద్ద హోల్‌సేల్ మార్కెట్‌గా ఎలా మారింది?



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని బేగం బజార్, నాలుగు శతాబ్దాలుగా నగరానికి ఆర్థిక జీవనాడిగా నిలుస్తోంది. నిజాం అలీ ఖాన్ అసఫ్ జా సానీ భార్య ఉమ్దా బేగం, వ్యాపారులకు భూమిని దానం చేయడంతో ఈ మార్కెట్ ఆవిర్భవించింది. ఒకప్పుడు ఏనుగుల శాలలు, ఖాళీ మైదానాలు ఉన్న ఈ ప్రాంతం, నేడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద టోకు వ్యాపార 2లో

# రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రశంసల జల్లు

# 'గృహజ్యోతి'తో వెలిగిన నిరుపేదల ఇళ్లు

### గతంలో కరెంటు బిల్లుల భారం.. నేడు జీరో బిల్లు లతో సామాన్యుల ఊరట

### ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై తెలంగాణ ప్రజల హర్షాతిరేకాలు

**బిక్కవోయిన పేదలకు 'జీరో బిల్లు' ఆసరా**

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

హైదరాబాద్ (ప్రత్యేక ప్రతినిధి): గత కేసీఆర్ పాలనలో నిరంతరం పెరిగిన కరెంటు బిల్లులు కట్టలేక, అంధకారంలో ఆవేదన చెందిన రోజులకు ముగింపు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం 'గృహజ్యోతి' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కార్ పై మిగతా2లో






## ఎల్ నినో ఎఫెక్ట్‌తో వర్షాలు లేక

# రైతుల గోస

**రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపుతున్న వాతావరణ మార్పులు**

**సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు, ఆందోళనలో అన్నదాతలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వానలు పడక రైతాంగం తీవ్రంగా అల్లాడుతోంది. సమయానికి వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు మొలకెత్తక, సాగు చేసిన పంటలు చేతికి అందక అన్నదాతలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**ఎండిపోతున్న పంట పొలాలు**

వానాకాలం సీజన్ ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో చెరువులు, మిగతా2లో

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి



### కాంగ్రెస్ మహా ధర్నా

తెలంగాణ పత్రిక హైదరాబాద్: ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వేదికగా ఉద్ధృత నిరసన వెయ్యి రోజులుగా జీతం తీసుకుంటూ, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా, అసెంబ్లీకి హాజరు కాకుండా, నియోజకవర్గంలో పర్యటించకుండా ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2లో

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం



**బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు**

**ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి**

**బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ**

తెలంగాణ పత్రిక: తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన మిగతా2లో

## డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

**కవితపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్**

**కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు**

**కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక**



తెలంగాణ పత్రిక: తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన మిగతా2లో

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా

● గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని ● 2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ ● కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి ● భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ఆశలు నెరవేరడం లేదని వ్యాఖ్య



తెలంగాణ పత్రిక: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని 2లో

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

**ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం**

**గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి**

**చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్**

**ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస**

**అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన**



తెలంగాణ పత్రిక: కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 2లో

## అవసరమైతే పాదయాత్ర చేస్తా..

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ, ప్రజల నీటి హక్కుల సాధన కోసం అవసరమైతే త్వరలోనే ప్రత్యక్ష పాదయాత్ర చేపడతానని సంచలన ప్రకటన చేశారు.

**లక్ష మందితో ప్రాజెక్టుల సందర్శన:**

రాష్ట్రంలో కాంగ్రెస్ నడుపుతున్నది థర్డ్ క్లాస్ పాలన అని మండిపడిన కేసీఆర్, కాంగ్రెస్ చెబుతున్నట్లుగా 'తెలంగాణ రైజింగ్' కాదని, 'తెలంగాణ ఫాలింగ్' ప్రత్యక్షంగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసానికి వ్యతిరేకంగా త్వరలోనే లక్ష మంది బీఆర్ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుల వద్దకు వెళ్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ప్రజల ముందే ఎండగడతామని తేల్చి చెప్పారు.

**అసెంబ్లీ తీరుపై తీవ్ర ఆగ్రహం:**

అసెంబ్లీ వేదికగా ప్రతిపక్షాలను ఆహ్వానిస్తున్న తీరును, అధికార పార్టీ నాయకుల భాషను కేసీఆర్ తప్పుపట్టారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బూతులు మాట్లాడుతున్నారని, అటువంటి ప్రవర్తన ఉన్న వారితో చర్చించేందుకు తాను అసెంబ్లీకి రావడం అవసరమా అని ప్రశ్నించారు. పదేపదే తన చావును కోరుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలోనూ, బయట ప్రజాక్షేత్రంలోనూ ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేయాలని, రైతాంగం మరియు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సర్కార్‌ను గట్టిగా నిలదీయాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు KCR దిశానిర్దేశం చేశారు.

## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వేదికగా ఉద్ధృత నిరసన వెయ్యి రోజులుగా జీతం తీసుకుంటూ, ప్రతిపక్ష పాత్ర పోషించకుండా, అసెంబ్లీకి హాజరు కాకుండా, నియోజకవర్గంలో పర్యటించకుండా ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తో పాటు పలువురు డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం

కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు గతంలో వారి ప్రభుత్వ హయాం లో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రశంసల జల్లు గృహజ్యోతి'తో వెలిగిన నిరుపేదల ఇళ్లు

గత కేసీఆర్ పాలనలో నిరంతరం పెరిగిన కరెంటు బిల్లులు కట్టలేక, అంధకారంలో ఆవేదన చెందిన రోజులకు ముగింపు పడింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం 'గృహజ్యోతి' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడంతో రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

**బిక్కవోయిన పేదలకు 'జీరో బిల్లు' ఆసరా**

గతంలో నెలనెలా వచ్చే కరెంటు బిల్లులు సామాన్యుల బడ్జెట్‌ను తలకిందులు చేసేవి. బిల్లులు చెల్లించలేక కనెక్షన్లు కట్ అవుతుంటే చీకట్లోనే జీవించాల్సిన పరిస్థితులు ఉండేవి. కానీ, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ హామీని అమలు చేయడంతో ఇళ్లలోకి 'జీరో కరెంటు బిల్లులు' వస్తున్నాయి. ఆదా అయిన ఆ పైసలతో నిరుపేద కుటుంబాలు తమ పిల్లల చదువులకు, ఆరోగ్యం, ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నాయి.

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

"గతంలో కరెంటు బిల్లులు చూస్తే భయమేసేది. ఇప్పుడు రూపాయి కూడా కట్టక్కర్లేకుండా ఉచితంగా వెలుగులు నింపినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు నీరాజనాలు పడుతున్నారు.

## ఎల్ నినో ఎఫెక్ట్‌తో వర్షాలు లేక రైతుల గోస

సాగునీరు అందక ఎండిపోతున్న పంటలు, ఆందోళనలో అన్నదాతలు రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వానలు పడక రైతాంగం తీవ్రంగా అల్లాడుతోంది. సమయానికి వర్షాలు కురవకపోవడంతో విత్తనాలు మొలకెత్తక, సాగు చేసిన పంటలు చేతికి అందక అన్నదాతలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**ఎండిపోతున్న పంట పొలాలు**

వానాకాలం సీజన్ ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో చెరువులు, కుంటల్లో నీటి మట్టాలు అడుగంటిపోయాయి. భానుడి భగభగలకు తోడు వర్షాభావ పరిస్థితులతో పొలాలు ఎండిపోతున్నాయి. వేలాది ఎకరాల్లో వేసిన పంటలు నీరు లేక వాడిపోతుండటంతో పెట్టిన పెట్టుబడులు కూడా దక్కవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**

ఏడాది పొడవునా కష్టపడి పంటలు పండించే తమను ఎల్ నినో రూపంలో కరువు కష్టాలు చుట్టుముట్టాయని,సాగునీరు మరియు విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పంటలను కాపాడాలని రైతాంగం కోరుతోంది. వర్షాభావంతో నష్టపోతున్న ప్రతి రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## 8 హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులు.. జాబితా విడుదల చేసిన కేంద్రం

దేశంలోని న్యాయవ్యవస్థలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సుల మేరకు ఎనిమిది హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తులను (సీజే) నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల వివరాలను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. కొలీజియం సిఫార్సు చేసిన కొద్ది రోజులకే కేంద్రం వేగంగా స్పందించి ఈ నియామక ప్రక్రియను పూర్తి చేయడం గమనార్హం. నియామకాల వివరాల్లోకి వెళితే.. ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వల్లూరి కామేశ్వరరావును పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అదేవిధంగా బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ రవీంద్ర వి. ఘుగే కలకత్తా హైకోర్టుకు నేతృత్వం వహించనున్నారు. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి బాంబే హైకోర్టు కొత్త సీజేగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకాల నేపథ్యంలో రాజస్థాన్ హైకోర్టు వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా అసాధారణ రీతిలో తీవ్ర ఆరోపణలు చేయడంతో పెద్ద వివాదం చెలరేగింది. ఈ పరిణామాల తర్వాత ఇప్పుడు అక్కడ పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజయ్ కుమార్ అగర్వాల్‌ను నియమించారు. మిగతా నియామకాలలో పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాను అదే కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టుకు చెందిన జస్టిస్ కృష్ణ రామ్ మహాపాత్ర ఛత్తీస్‌గఢ్ హైకోర్టు సీజేగా, గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అల్పేష్ యశ్వంత్ కోగ్జే మధ్యప్రదేశ్ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు. రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ పుష్పేంద్ర సింగ్ భాటిని జమ్మూ ఒ కాశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాలతో పలు హైకోర్టులలో న్యాయపాలన మరింత పటిష్ఠం కానుంది.

## 400 ఏళ్ల బేగం బజార్ చరిత్ర తెలుసా

ఒకప్పుడు ఏనుగుల శాలలు, ఖాళీ మైదానాలు ఉన్న ఈ ప్రాంతం, నేడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద టోకు వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెంది, విభిన్న సంస్కృతులకు నెలవుగా మారిందిహైదరాబాద్ నడిబొడ్డున ఉన్న బేగం బజార్, నిరంతర సందడి, సజీవంగా ఉండే వాణిజ్యానికి ప్రతీక. ప్రజల కోలాహలం, కూలీల శ్రమ, వాహనాల రాకపోకలు, మసాలా వాసనలు, మెరుస్తున్న స్టీలు పాత్రలు, ఎన్నెన్నో రకాల వస్తువులు... ఈ దృశ్యాలన్నీ బజార్ దైనందిన జీవితంలో అంతర్భాగం. నాలుగు వందల సంవత్సరాలకు పైగా, ఈ బజార్ హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయగా నిలిచింది. ఒకప్పుడు ఏనుగుల పాదాల చప్పుడు వినిపించిన ఈ ఇరుకైన వీధుల్లో, నేడు ఆధునిక రవాణా సౌకర్యాల రణగొణ ధ్వనులు ప్రతిధ్వనిస్తున్నాయి. ఇది కేవలం ఒక మార్కెట్ మాత్రమే కాదు, హైదరాబాద్ చారిత్రక పరిణామానికి నిలువెత్తు సాక్ష్యం.కుతుబ్ షాహీ కాలం నుండి అసఫ్ జాహీ పరిపాలన వరకు మూడు-నాలుగు శతాబ్దాల క్రితం, కుతుబ్ షాహీ కాలంలో నేటి బేగం బజార్ ప్రాంతం పూర్తిగా భిన్నంగా ఉండేది. జనసమూహం బదులుగా, అక్కడ విస్తారమైన మైదానాలు, తోటలు, జంతువుల దొడ్లు, చెల్లాచెదురుగా ఉన్న కొద్దిమంది వ్యాపారులు మాత్రమే కనిపించేవారు. ఆ సమయంలో వ్యాపారానికి ఒక నిర్దిష్ట కేంద్రం లేకపోవడం వల్ల, వ్యాపారులు ఒకచోట కూడబలుకుకుని వ్యాపారం చేసే అవకాశం ఉండేది కాదు. ఏ నగరమైనా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే, దానికి ఒక శాశ్వతమైన, సుస్థిరమైన వాణిజ్య కేంద్రం అవసరం అనే విషయాన్ని అప్పటి ప్రముఖులు గుర్తించారు.

**ఉమ్దా బేగం ఉదారత: ఒక మార్కెట్ ఆవిర్భావం**

అసఫ్ జాహీ శకం ప్రారంభమైన తరువాత, నిజాం అలీ ఖాన్ అసఫ్ జా సానీ భార్య అయిన ఉమ్దా బేగం, అద్భుతమైన దాతృత్వాన్ని ప్రదర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను ఆమె గ్రహించారు. వ్యాపారం వృద్ధి చెందుతున్నప్పటికీ, దానికి తగిన వ్యవస్థీకృత మార్కెట్ లేదని గుర్తించారు. ఆ సమస్యకు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని అందించారు. వేలాది కుటుంబాలకు తరతరాలుగా గౌరవప్రదమైన జీవనోపాధిని అందించడానికి వీలుగా, ఆమె ఒక విశాలమైన భూమిని ప్రత్యేకంగా వ్యాపారుల కోసం దానం చేశారు. ఉమ్దా బేగం ఈ అపూర్వమైన ఉదారతకు గుర్తుగా, కృతజ్ఞతతో వ్యాపారులు ఈ కొత్త బజార్‌కు బేగం బజార్ అని పేరు పెట్టారు.ఏనుగుల శాల నుండి టోకు కేంద్రంగా..

ఒకప్పుడు ఫిల్ ఖానా (రాజ ఏనుగుల శాలలు) గా ఉన్న ఈ ప్రాంతం, ఉమ్దా బేగం దానం చేసిన భూమితో కొత్త జీవితాన్ని సంతరించుకుంది. ఈ ప్రాంతం అందుబాటులోకి రావడంతో, వివిధ ప్రాంతాల నుండి వ్యాపారులు ఇక్కడికి తరలివచ్చారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రల నుండి వ్యాపారులు, స్థానిక దక్కనీ సమాజాలతో కలిసి, ఇక్కడ తమ వ్యాపారాలను స్థాపించారు. ఇది ఒక అద్భుతమైన సాంస్కృతిక సమ్మేళనంగా మారింది, హైదరాబాద్ "గంగా-జమునీ తెహజీబ్"కు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. కాలక్రమేణా, ఇది కేవలం మసాలా దినుసులు, ధాన్యాలకు మాత్రమే కాకుండా, ఇత్తడి, రాగి సామాగ్రి నుండి ఆధునిక స్టెయిన్‌లెస్ స్టీల్, కిరాణా సరుకుల పంపిణీ కేంద్రంగా అభివృద్ధి చెందింది. "ఘోడే కీ ఖబ్ర" వంటి స్థానిక జానపద కథలు కూడా ఈ మార్కెట్ చరిత్రలో భాగమయ్యాయి. బేగం బజార్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద టోకు వ్యాపార కేంద్రాలలో ఒకటిగా నిలుస్తోంది, రోజుకు కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. నాలుగు వందల సంవత్సరాల ఆర్థిక వారసత్వాన్ని మోస్తూ, బేగం బజార్ తన రూపాన్ని మార్చుకుంటూనే ఉంది, కాలంతో పాటు మారుతున్న అవసరాలకు అనుగుణంగా తనను తాను మలుచుకుంటూ, హైదరాబాద్ ఆర్థిక, సాంస్కృతిక జీవనానికి ఒక అనివార్యమైన భాగంగా కొనసాగుతోంది. ఇది ఎప్పటికీ అంతం లేని ఒక కథ, ఎందుకంటే కొన్ని మార్కెట్లు ఎప్పుడూ అంతం కావు, అవి కేవలం స్వీకరించబడతాయి.

## హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

# బుచ్చంపేటలో మారుమోగిన గులాబీ నినాదాలు

**-కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ నిరసన**

**మంగపేట, సెప్టెంబర్ 06,(తెలంగాణ పత్రిక)**



ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుచ్చంపేట బొడ్డురాయి నుంచి గల్లీగల్లీలో గులాబీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2,500, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, తులం బంగారం, స్కూటీ వంటి హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాల విషయంలోనూ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకించారు. ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో, మ్యాజిక్ డ్రైవర్ల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొంటూ ఆటో డ్రైవర్లతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని చిట్టీమల్ల సమ్మయ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు బూరుగుల వెంకటమల్లు, ప్రధాన కార్యదర్శి మండల ఉప్పలయ్య, ఎండీ సాధిఖాళీ, మండల రమేష్, కొంపెల్లి రాజు, నాగుల సతీష్, పిట్టల సత్యం, వీరవేణి రమేష్, బెల్లం సాయిలు, మద్దెల కృష్ణ, జాజుల నర్సయ్య, మద్దెల రాజు, పొలాబోయిన నగేష్, చిట్టీమల్ల సోమయ్య, ధర్మారపు శివ, వెలిశాల వెంకటరాములు, మెట్టు విజయ్, కాటూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.కావాలంటే దీనికి ఇంకా పవర్‌ఫుల్ హెడ్‌లైన్, 2 లైన్ల సబ్‌హెడ్, లేదా చిన్న వార్తగా కూడా మార్చి ఇస్తాను.

# నిజాంపేట్ లో సమస్యల పరిష్కారానికి బీజేపీ డిమాండ్

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:**



నిజాంపేట--బండారి లేఅవుట్ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, దోమలు, తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ 275 డివిజన్ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన పాదయాత్ర నిర్వహించారు. బండారి లేఅవుట్‌లోని శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం నుంచి నిజాంపేట ప్రధాన రహదారి వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నివాసితులకు సరిపడా మంజీరా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి మాట్లాడుతూ.. నిజాంపేట సర్కిల్‌లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. ఆస్తిపన్ను వసూళ్లపై చూపుతున్న శ్రద్ధను ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనపై చూపడం లేదని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాదయాత్రలో భాగంగా రోడ్డుపై ఉన్న గుంతల వద్ద పూలు చల్లి నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు రహదారులు, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేని పాలనపై వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సచిన్, దాసి నాగరాజు, సుమన్‌రావు, ఎన్.ఆర్.కె. ముదిరాజ్, సాయికిరణ్, శిల్పారెడ్డి, కూన ప్రసాద్, మల్లేష్ గౌడ్, ఉదయ్ కిరణ్, అమర్, బుడ్డి శ్రీనివాస్, అమరేందర్, సతీష్, కృష్ణ, కిషన్, ఈశ్వరరావు, వీహెచ్‌పీ నాయకుడు వెంకటేష్, నాగేంద్ర, ఫణి, రాజేష్, సంతోష్‌రెడ్డి, వర్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

**-బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ డిమాండ్**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:**





ఆటో కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి కార్మికుడికి ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలని, ఇప్పటివరకు బకాయి పడిన మొత్తాన్ని చెల్లించాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఐదో రోజు సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏటా రూ.12 వేల సాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మూడేళ్లు గడిచినా ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఒక్కో ఆటో కార్మికుడికి రూ.36 వేల వరకు బకాయి ఉందని, ఆ మొత్తాన్ని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రాత్రివేళలు పలు ప్రాంతాల్లో వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదని, డ్రైనేజీ మూతలు కుంగిపోవడం, రహదారుల పరిస్థితి అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉత్తర హైదరాబాద్‌కు మెట్రో రైలు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉత్తర హైదరాబాద్‌ను విస్మరించి ఫోర్త్ సిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాల పేరుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తారని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని కేపీ.వివేకానంద్ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో కుత్బుల్లాపూర్ నియోజ కవర్గానికి చెందిన వివిధ మున్సిపాలిటీల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఆటో కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేక ముద్ర

**-గంజాయి నియంత్రణ తీవ్రవాద నిర్మూలన ప్రజల్లో పెరిగిన భరోసా.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకాన్ని మరింత పెంచుతున్నాయి. లా అండ్ ఆర్డర్‌ను పటిష్టంగా అమలు చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసు యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం, నిరంతర నిఘా, తనిఖీలు, ప్రజలతో పోలీసుల అనుసంధానం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు.

**తీవ్రవాదంపై అప్రమత్తమైన నిఘా**

ఒకప్పుడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతంగా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరం. ఈ నేపథ్యంలో పోలీసు బలగాలను సమన్వయం చేస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా ఎస్పీ రోహిత్ రాజ్ చర్యలు చేపడుతున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. మారుమూల ప్రాంతాల్లో కూడా పోలీసుల ఉనికి, నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు భద్రతా భావన కల్పిస్తున్నారు.

**ప్రజలతో మమేకమవుతున్న పోలీసు శాఖ**

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమనే భావనతో పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. సమస్యలపై ప్రజలు పోలీసులను ఆశ్రయించే పరిస్థితిని కల్పించడం, ఫిర్యాదులపై స్పందించడం, చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం పెరుగుతోంది.

**అభినందనలు అందుకుంటున్న ఎస్పీ రోహిత్ రాజ్**

శాంతిభద్రతల పరిరక్షణ, గంజాయి నియంత్రణ, తీవ్రవాద నిర్మూలన, అసాంఘిక కార్యకలాపాల కట్టడిలో పోలీసు శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్న ఎస్పీ రోహిత్ రాజ్‌కు జిల్లా ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగిస్తూ ప్రజలకు మరింత భద్రత కల్పించాలనే లక్ష్యంతో పోలీసు యంత్రాంగం ముందుకు సాగితే భద్రాద్రి కొత్తగూడెం మరింత ప్రశాంతమైన జిల్లాగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6**



సెప్టెంబర్ 7 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ



**మంగపేట, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):**

మంగపేట మండలం నర్సాపూర్ బోర్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి, ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ముత్యాలమ్మ తల్లిని భక్తులు ప్రార్థించారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ముత్యాలమ్మ తల్లి కృపాకటాక్షాలు ఉండాలని భక్తులు కోరుకున్నారు.కావాలంటే దీనికి ఇంకా ఆకర్షణీయమైన పత్రికా హెడ్‌లైన్‌తో పాటు 2 లైన్ల సబ్‌హెడ్ కూడా ఇస్తాను.

# మార్షల్ ఆర్ట్స్ లో రాణిస్తున్న విద్యార్థులకు సన్మానం



**కామారెడ్డి ,సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అయిండ్ల లితునా, విరాజ్ హర్షాలు ఇటీవల మార్శాల్ ఆర్ట్స్ లో రాణించడంతో వారిని ఆదివారం సదాశివనగర్ మండల టి ఆర్ ఎస్ అధ్యక్షుడు కాలాలి సాయగౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే విద్యతో పాటు, ఆటలు పాటల్లో, నృత్యలలో రాణించాలన్నారు. చిన్ననాటి నుండే చదువుతోపాటు కుంఫులో రాణిస్తూ కూచిపూడి నాట్యంలో చిన్న నాటి తనంలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సాధించడం, జిల్లాకు, మండలానికి, గ్రామానికి కీర్తిని తీసుకొచ్చారన్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అయిండ్ల శ్వేత రాజులకు జన్మించిన అయిండ్ల లితున హైదరాబాద్ ఇండోర్ స్టేడియంలో జరిగిన మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ తో పాటు సిల్వార్ మెడల్ సాధించిందన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ నృత్య కారులతో నిర్వహించిన కూచిపూడి నృత్యం లో గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు లో చోటు సంపాదించుకుందని, విరాజ్ హర్ష కుంఫు లో గోల్డ్ మెడల్, బ్రాంజ్ మెడల్ సాధించడం సంతోషకరమన్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పలువురికి ఆదర్శంగా నిలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం లో మండల టి ఆర్ ఎస్ మహిళ అధ్యక్షురాలు ఉప్పల్ వాయ్ సంధ్య, సోషల్ మీడియా ఇంచార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మన్, సడిమేలా నర్సింలు, అస గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలపై నిరసన కార్యక్రమం

-హామీలనువిస్మరించిన రేవంత్ సర్కార్

-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



కామారెడ్డి, సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ ల పేరుతో 420 అమలు కాని హామీలను ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజుల అయినా 420 హామీలను నెరవేర్చలేదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిరసన తెలిపారు అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ ప్రధానంగా యువతకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, చదువు కునే ఆడబిడ్డలకు స్కూటీల్, ల్యాప్టాప్ లను ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ని టీఆర్ఎస్ పార్టీ పక్షాన కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ బి ఆర్ ఎస్పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ ఆధ్వర్యంలో యువతి, యువకులు, విద్యార్థిని , విద్యార్థులు ప్రశ్నిస్తు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా డిగ్రీ కళాశాల నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు దాదాపుగా 5000 మంది యువతిని, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్లను దిగ్బంధించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు, ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామంలో ఏడేళ్లుగా మట్టి గణపతులే

-ఆదర్శంగా నిలుస్తున్న గ్రామం




కామారెడ్డి , సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వినాయక చవితి వస్తే చాలుఎక్కడ చూసినా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు, నీటి కాలుష్యం అనే చర్చ మామూలే. భారీ విగ్రహాలతో ఆర్భాటం చేసి ఆ తర్వాత చెరువులు, కుంటలను కలుషితం చేయడం ప్రతి ఏడాది చూస్తూనే ఉన్నాం. కానీ కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ యువత మాత్రం ఏడేళ్లుగా ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

**ఏడేళ్లుగా మట్టి గణపతులకే పట్టం**

గర్గుల్ గ్రామంలో గత ఏడేళ్లుగా వినాయక మండపాల్లో మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గ్రామ యువత ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. చెరువు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలకు సహజ రంగులు అద్ది పూజలు నిర్వహిస్తున్నారు. నిమజ్జనం తర్వాత ఈ విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోయి చెరువు, కుంటలకు ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మంచి ఆలోచనకు ఆ గ్రామ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ అండగా నిలుస్తున్నారు. తాను సర్పంచ్ గా పనిచేస్తున్న కాలంలో 7 ఏళ్ల క్రితం యువతను ప్రోత్సహిస్తూ, అవసరమైన సహకారం అందిస్తూ ముందుకు నడిపించారు. అప్పటి నుంచి ప్రతీ యేడు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం ఆయన సతీమణి దివ్య కూడా మట్టి గణపతులనే ప్రోత్సాహిస్తుండడంతో యువత వారి అడుగుజాడల్లో నే నడుస్తున్నారు. కేవలం మట్టి గణపతులే కాదు పండుగ నిర్వహణలో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, పర్యావరణ హితకరంగా ఉత్సవాలను జరుపు కొంటున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ముధోల్:06సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని అష్ట గ్రామానికి చెందిన ఆర్మూర్ బ్రహ్మానందరెడ్డి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. ఆర్మూర్ బ్రహ్మానంద రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకున్నారు. ఈయన వెంట సర్పంచ్ రావుల శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ లు రావుల పోశెట్టి,అశోక్,నాయకులు లోలం మురళి,అనిల్, విశ్రాంత ఉద్యోగి ముత్యం రెడ్డి,సాయిలు తోపాటు తదితరులున్నారు.

# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ నిర్మాణం

-భద్రాచలంలో రూ 1.50 కోట్ల వ్యయంతో డార్మెంటరీ నిర్మాణాలకు భూమి పూజ.

-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

-భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి.

-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6





వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ - ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరాను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత,వార్డు సభ్యులు రమణ,కారం దుర్గారావు,వాణి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

-61వ సారి రక్తదానంతో ఆదర్శం

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో లచ్చిరెడ్డి (70) కి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో జిల్లా కేంద్రానికి చెందిన జీడిపల్లి శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి 61 వసారి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి రక్తదాన కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని నాడు కామారెడ్డికే పరిమితమైన రక్తదాన కార్యక్రమాలు నేడు తెలంగాణ రాష్ట్రమంతా విస్తరించి ఆపదలో ఉన్నవారికి సకాలంలో నష్టాన్ని అందజేయడం కోసం నిరంతరంగా కృషి చేయడం జరుగుతుందని, యువతలో రక్తదానం పట్ల అవగాహన కార్యక్రమాలు తల సేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు రక్తదానానికి ముందుకొచ్చిన శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు

-తెలంగాణలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ రాష్ట్ర జనతా పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

కరీంనగర్ సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతున్నప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం కనబడడం లేదు యువతకు శాశ్వత ఉపాధి కల్పించే దిశగా సమగ్ర కార్యరూపం చేపట్టడం లేదని తెలంగాణ జనత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ విమర్శించారు రాష్ట్రంలో వేలాది మంది విద్యావంతులైన యువతకు డిగ్రీలు డీజీలు సాంకేతిక విద్య పూర్తి చేసి సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయినది ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ వయోప రిమితి దాటిపోతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఉద్యోగుల భర్తీకి స్పష్టమైన జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ప్రతి శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వెంటనే నోటిఫికే షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు కేవలం హామీ లు నిరుద్యోగ యువతకు సమస్య పరిష్కారం కాదన్నారు . ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు సృష్టించేం దుకు పరిశ్ర మలను తెలంగాణలోకి తీసుకురావా లని స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించే దు స్థితి ఉపాధి విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు నిరు ద్యోగ యువతకు పెండింగ్లో ఉన్న నిరుద్యోగ భృతి విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని అర్హులైన యువతకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఉతాడి శివాజీ డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి అవకాశాలు మరింత పరిమితంగా ఉండకుండా ప్రతి జిల్లాలో ఉద్యోగ మేళాలు నైపుణ్య శిక్షణ కేంద్రాలు పరిశ్రమల ఆధారిత శిక్షణ స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని ప్రభు త్వాన్ని కోరారు . రాష్ట్ర జిల్లా ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగ మేళా లు కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ వాటిని మరింత విస్తృతంగా ఫలితాల ఆధారంగా అమలు చేయాల్సిన అవసరం ఉంద న్న తెలంగాణ యువతకు ఉద్యోగం అడగడం కాదు ఉద్యోగం పొందే హక్కు ఉంది వారి భవిష్యత్తును రాజకీయ హామీలకు పరిమితం చేయకుండా ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని కుతాడి శివరాజ్ ప్రభుత్వం విఫలమైతే తెలంగాణ జనతా పార్టీ యువత తరపున ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని ఆయన హెచ్చరించారు

# కాంగ్రెస్ హయాంలో పల్లెలు విధ్వంసం పడకేసిన పారిశుద్ధ్యం

-నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

కామారెడ్డి ,సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై టిఆర్ఎస్సమరభేరి కార్యక్రమంలో భాగంగా పల్లెల విధ్వంసం , పడకేసిన పారిశుద్యానికి నిరసనగా దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఇచ్చిన హామీలను అమలు చేయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వ 420 మోసాలపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది.ఎన్నికలలో ఇచ్చిన గ్యారంటీల బాకీ కార్డును ప్రజలకు అందజేయడం జరిగింది. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కెసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పల్లెలు మరియు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. పల్లె ప్రగతి లో భాగంగా ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు హరితహారం క్రింద మొక్కలు నాటడం ట్రాక్టర్లు - ట్రాలీల కొనుగోలు వైకుంఠ ధామాలు డంపింగ్ యార్డులు పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలు ఇంటింటికి చెత్త సేకరక్రీడా ప్రాంగణాలుపల్లె ప్రగతి పర్యవేక్షణకు ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారి, మరియు పంచాయతీకి మండల స్థాయి అధికారిని నియమించడం ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలు మరియు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ లేకపోగా గ్రామ పంచాయతీకి రావలసిన ఎస్ ఎఫ్ సి గ్రాంటు ను కూడా ఈ ప్రభుత్వం ఈ వెయ్యి రోజులలో ఒక్కసారి కూడా విడుదల చేయలేదు. గ్రామపంచాయతీ సపాయి కార్మికులకు జీతాలను పంచాయతీ సాధారణ నిధుల నుండి ఇచ్చే పరిస్థితి నెలకొంది. ఇలా అన్ని విధాలా తెలంగాణ రాష్ట్రాన్ని కుంటు పడేలా చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని తెలంగాణా ప్రజలు చూస్తూ ఊరుకోరు వచ్చే ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని తెలియజేస్తూ ఆనాడు మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఈ బీఆర్ఎస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదుప్రజల పక్షాన ఉండి ప్రభుత్వ వైఖరిపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# నాటు బాంబు పేలి దూడకు తీవ్ర గాయాలు

కామారెడ్డి ,సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



వన్యప్రాణుల నుంచి పంట పొలాల రక్షణకు పెట్టిన నాటు బాంబు పేలి మేతకు వెళ్లిన దూడకు తీవ్ర గాయాలయ్యాయి. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా పరిధిలోగల రాజఖాన్ పేట రోడ్డు పక్కన గల అటవీ భూమిలో పశువులను మేతకు తోలారు. లకావత్ రాజుకు చెందిన దూడ పొలం రక్షణకు పెట్టిన నాటుబాంబు పేలడంతో తల భాగం గొంతు వరకు ఛిద్రమైంది. ఆ దూడ ప్రాణాయస్థితికి చేరుకుంది. సుమారు పదివేల రూపాయల విలువ గల దూడను కోల్పోయినట్టు బాధితులు వాపోయారు. పంట రక్షణ కోసం వన్యప్రాణులను చంపడానికి ఏర్పాటుచేసిన నాటు బాంబులు పెట్టడం, కరెంటు షాక్ పెట్టడం వంటి వాటిని అటవీశాఖ అధికారులు నియంత్రించ లేకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వన్యప్రాణుల నుంచి పంట రక్షణకు సోలార్ ఏర్పాటు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనకు నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని బాధిత రైతు నిలదీశాడు.

# చేయుత పెన్షన్ లో బీడీ కార్మికుల పెన్షన్ దరఖాస్తులు తీసుకుని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్క బీడీ కార్మికులకు 4016/-రూ,ల,జీవన భృతి ఇవ్వాలి

-తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులుయస్, సిద్దిరాములు

కామారెడ్డి, సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూగత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే,బీడీ కార్మికులకు, 2014,పిబ్రవరి,28,కటాఫ్ తేదీని తొలగించి, 2016,రూ, 4016, రూ, పెంచి ప్రతి ఒక్క బీడీ



కార్మికులకు, ఎలాంటి షరతు లేకుండా ఇస్తానని చేప్పిన ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజు లు,గడిచిన నేటికి బీడీ కార్మికులకు ఇవ్వకపోవడం సిగ్గు చేటు, చేయుత పెన్షన్ లో బీడీ కార్మికులను అవకాశం ఇవ్వకపోవడం సరి కాదు, చేయుత పెన్షన్ లో బీడీ కార్మికులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం,లేని ఎడల బీడీ కార్మికుల పోరాటం తీవ్రం చేస్తాని,గ్రామ లకు, ఎమ్మెల్యే,లను,మంత్రి కార్మికులు అడ్డు కోవాలి పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర కోషదికారి, సైయ్యద్, జిల్లా కార్యదర్శి, వేణు,జిల్లా నాయకులు, లక్ష్మి, అరుణ,కళ,తదితరులు పాల్గొన్నారు.

# హైటెన్షన్ లైన్ కింద అక్రమ నిర్మాణాలు.. అధికారుల చర్యలు శూన్యం!

-వరుస కథనాలు వెలువడినా కదలని యంత్రాంగం..

-ప్రజల భద్రతపై అధికారుల నిర్లక్ష్యమా?

-రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబరు 06:(తెలంగాణ పత్రిక)

హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న నిర్మాణాలపై వరుసగా వార్తా కథనాలు వెలువడుతున్నా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీహెచ్ఎంసీ సర్కిల్––49 పరిధిలోని సుదర్శన్‌నగర్ కాలనీలో హైటెన్షన్ లైన్ల కింద నిర్మాణాలు కొనసాగుతున్న విషయాన్ని గతంలోనే వెలుగులోకి తీసుకువచ్చినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యుత్ లైన్లకు సమీపంలో భవనాలు, షెడ్లు నిర్మించడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా అదనపు నిర్మాణాలు చేపట్టారా? హైటెన్షన్ లైన్ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు ఎలా వచ్చాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**వార్తలు వచ్చినా.. చర్యలు ఎక్కడ?**

ప్రజల భద్రతకు సంబంధించిన అంశంపై ఇప్పటికే పలుమార్లు కథనాలు ప్రచురితమైనప్పటికీ సంబంధిత అధికారులు కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఫిర్యాదులు, ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు



హైటెన్షన్ లైన్ కింద అక్రమ నిర్మాణాలు..
అధికారుల మౌనం ఎందుకు



జీహెచ్ఎంసి సర్కిల్-49లో నిబంధనలకు తూట్లు..
అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

తీసుకోకపోతే అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా ప్రోత్సాహం లభించినట్టే అవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదం జరిగాకే మేల్కొంటారా?**

హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చిన్నపాటి విద్యుత్ ప్రమాదం కూడా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నిబంధనలను ఉల్లంఘిస్తున్న నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

**అధికారుల మౌనం వెనుక కారణమేంటి?**
**నిర్మాణాలను పరిశీలించారా.. లేదా?**
**అనుమతులు లేకుంటే చర్యలు ఎందుకు లేవు?**
**ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తున్నారా?**

అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

వరుస కథనాలు వెలువడుతున్నా యంత్రాంగం స్పందించకపోవడం ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

# పురావస్తు శాఖ అనుమతి రాగానే యోగా నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం

●రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడి ●భూమి పూజకు ప్రజలు తరలి రావాలని మంత్రి పిలుపు

జగిత్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన ధర్మపురి పుణ్యక్షేత్రంలోని శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ విస్తరణకు పురావస్తు శాఖ అనుమతి రాగానే ఆలయ విస్తరణ పనులు చేపడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ సోమవారం తెల్లవారు జామున నిర్వహించే భూమి పూజ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర రవాణ శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు భూమి పూజ కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉగ్ర నరసింహ స్వామి పునర్నిర్మాణ పనులను గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పురావస్తు శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండటంతో కేంద్ర పురావస్తు శాఖ నుంచి అనుమతి రాగానే శ్రీ యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడతామని మంత్రి తెలిపారు. సోమవారం తెల్లవారు జామున 2 గంటలకు 48 నిమిషాలకు భూమి పూజ కార్యక్రమానికి ధర్మపురి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, వేముల రాజు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం వ్యాఖ్యలపై మండిపాటు..

-కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 06

కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు యడ్మ సత్యం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. నిరుపేదల ఇళ్ల విషయంలో సత్యం అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, కౌన్సిలర్‌గా ఓడిపోయిన సత్యం ఎమ్మెల్యేను విమర్శించే స్థాయిలో లేరని, బాధ్యతాయుతంగా మాట్లాడాలని హెచ్చరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో గతంలో మంజూరైన ఇళ్లు అసంపూర్తిగా ఉండటంతో గృహప్రవేశాలు జరగలేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించి, సౌకర్యాలు కల్పించి గృహప్రవేశాలు చేయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్‌లో కొత్త, పాత అంటూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంద న్నారు. ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు



కలిసికట్టుగా కృషి చేశారని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్ కుమార్, షేక్ ఏజాస్, మార్కెట్ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, చిత్తరి శ్రీనివాసులు, సిలార్ పల్లి రాజశేఖర్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎహియ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఆరిఫ్ అలీ, యువజన కాంగ్రెస్ నాయకులు పడకండి వెంకటేష్, దున్న సురేష్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో వినూత్న నిరసన

-రోడ్లను శుభ్రం చేసిన గంప గోవర్ధన్



కామారెడ్డి, సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను ఎత్తిచూపుతూ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దిన్ పాల్గొన్నారు. గ్రామంలోని రోడ్లను స్వయంగా గంప గోవర్ధన్ ముజీబొద్దీన్ స్వయంగా శుభ్రం చేస్తూ చెత్తను తొలగిస్తూ కాంగ్రెస్ పాలనలో పడకేసిన పారిశుద్ధ్య వ్యవస్థను ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ హయాంలో 'పల్లె ప్రగతి'తో గ్రామాల్లో పారిశుద్ధ్యానికి, అభివృద్ధికి పెద్దపీట వేశామని, ప్రస్తుతం గ్రామాల్లో కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కూడా కరువయ్యాయని గంప గోవర్ధన్ విమర్శించారు.

## భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాత డా. బీ.ఆర్ అంబేద్కర్



జగిత్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆదివారం రోజున ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు డిక్కి జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో తహసీల్ చౌరస్తాలోని భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ స్టేట్ టీచర్ యూనియన్ జనరల్ సెక్రటరీ పోచంపల్లి కొమురయ్య పూలమాలతో నివాళ్లులు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు సమానత్వం న్యాయం సామాజిక సంస్కరణలలో వారి ఆలోచనలు ఆశయాలు ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తరి ప్రభాకర్ కాయతీ శ్రీనివాస్ ముద్దమల్ల ప్రవీణ్ కుమార్ కంటి అంజయ్య అడ్వకేట్ ఉమామహేష్ రుద్ర సుంకే మహేష్ మనోహర్ కమలాకర్ బొల్లం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో నూతన గృహాన్ని ప్రారంభించిన పోచారం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ పుప్పల గంగారం నూతన గృహాన్ని బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ దంపతులు పుప్పల గంగారం సంధ్య కలసి రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోటగిరి ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ఉపాధ్యక్షులు అనిల్ కులకర్ణి మాజీ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హమీద్ డైరెక్టర్లు శ్రీకాంత్ హైమద్ శంకర్ కోటగిరి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ ఉపాధ్యక్షులు కొర్ర రవి నాయక్ సర్పంచ్ లు ఈరవంత్ రావు పటేల్ కనకమెడల శ్రీనివాసరావు స్థానిక నాయకులు వెల్లంకి రంగదాసు చౌదరి జగదీష్ పటేల్ గైని అర్జున్ విజయ్ శంకర్ రాజప్ప పటేల్ కోటగిరి సుదర్శన్ కృష్ణారెడ్డి పుప్పల పెద్ద సైదయ్య సతీష్ కుమార్ సాయి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా మా ఫౌండేషన్



పాలకుర్తి/తోరూర్ (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య:

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఇల్లు అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్' అండగా నిలిచింది. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్ తొర్రూరు సభ్యులు 25 కేజీల బియ్యం, కూరగాయలు, పప్పులు, ఉప్పుతో పాటు బట్టలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మా ఫౌండేషన్ ఫౌండర్ పస్తం కృష్ణ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం మానవీయ బాధ్యతని, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రాథమిక అవసరాల కోసం ఈ సహాయం అందించామని తెలిపారు. బాధితులకు సహాయం చేసేందుకు దాతలు కూడా ముందుకు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 'మా ఫౌండేషన్' ప్రతినిధులు, సభ్యులు మరియు మేరా తొర్రూరు ఇంస్టాగ్రామ్ మస్తాన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం

-కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ గ్రామ ఉపసర్పంచ్ నంబు ఇస్తారి...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 06



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించి ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేస్తూ ర్యాలీలు, నిరసనలు చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, వెంకటాపూర్ గ్రామ ఉప సర్పంచి నంబు ఇస్తారి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసా, రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్ల వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిచి బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇస్తారి మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పాలనలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతోనే ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన బిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు.

## నోటీసు ఫారాల స్పెషల్ క్యాంప్



ముధోల్:06సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద ఆదివారం ఎస్ఐఆర్ నోటీసు ఫారాల ప్రత్యేక క్యాంప్‌ను రెవెన్యూ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్వో)లు నిర్వహించారు.గత నెల లో ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేసి ప్రజలు అధికారులకు అందజేశారు. పరిశీలనలో తప్పులు, పొరపాట్లు ఉన్నట్లు గుర్తించిన వారికి ఇటీవల అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నోటీసులు అందుకున్న ప్రజలకు అవసరమైన వివరాలు తెలియజేసి, ఫారాల్లోని లోపాలను సరిచేసేందుకు ప్రత్యేక క్యాంప్ నిర్వహించినట్లు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బాల కిషన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి 6 ఫారం నింపాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఫారం 7,తొలగించుట, ఫారం 8 లో తప్పులు,చిరునామా ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవో నర్సయ్య, బూత్ లెవెల్ అధికారులు విజయ, చిన్ను బాయ్, విజయ లక్ష్మీ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

-బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:



ప్రభుత్వ ఉద్యోగులు, వీఆర్ఏల న్యాయబద్ధమైన సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆదివారం టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సంఘం సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, నూతన పీఆర్సీని అమలు చేయడం, ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచడం వంటి డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను రాష్ట్రానికి బదిలీ చేయాలని, భాషా పండితులు, పీఈటీలు, 398 మంది స్పెషల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయడం, అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులకు గృహ వసతి కల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం వంటి డిమాండ్లను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయడంతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఉద్యోగులు కోరారు. జోనల్ వ్యవస్థను పునఃపరిశీలించాలని, మహిళా ఉపాధ్యాయ ఉద్యోగినులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్లు 81, 85 ప్రకారం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వీఆర్ఏ సంఘం ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హామీ ఇచ్చారు.

## పేదల ఇళ్ల కూల్చివేతలపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఈటల

కుత్బుల్లాపూర్‌లో పేద, మధ్యతరగతి కుటుంబాలతో ఎంపీ సమావేశం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6:



పేదలు, మధ్యతరగతి ప్రజలు ఏళ్ల తరబడి నివసిస్తున్న ఇళ్లను కూల్చివేసే విషయంలో ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల కూల్చివేతలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. గిరినగర్ డివిజన్‌లో గరిగే శేఖర్ ఆధ్వర్యంలో, రంగారెడ్డి నగర్ డివిజన్‌లో రంగా శ్రీనివాస్ గౌడ్, బుర్ర మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో గృహ నివాస యజమానులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడు తూ.. పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లను కూల్చివేయడం వల్ల వారి జీవన భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. పేదల ఇళ్లకు రక్షణ కల్పించే విషయంలో ప్రజలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి, మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా ప్రభారీ నందనం దివాకర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, రాజారెడ్డి, సదానందం, శ్యామ్, జూల, సందీప్, నారాయణ్ గౌడ్, రామన్‌తో పాటు బీజేపీ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థలం విషయంలో ఇద్దరిపై కేసు నమోదు

-నిందితుల కోసం గాలింపు

-గంభీరావుపేట ఎస్సై సిహెచ్ శ్రీకాంత్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో సముద్రలింగాపురం గ్రామానికి చెందిన ఎక్కలదేవి మధు, తండ్రి బాలయ్య, వయస్సు 29 సంవత్సరాలు, కులం యాదవ ఎక్కలదేవి మహేష్, తండ్రి బాలయ్య, వయస్సు 32 సంవత్సరాలు, కులం యాదవ అనే ఇద్దరు వ్యక్తులపై రహదారి వినియోగానికి సంబంధించి జరిగిన వివాదాలపై గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగింది తేదీ 16-07-2026న మధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో, సముద్రలింగాపురం గ్రామం నుండి వాగు వైపు ప్రభుత్వ అనుమతితో వెళు న్న ట్రాక్టర్లను పై ఇద్దరు వ్యక్తులు తమ పొలం వద్ద అడ్డగించి, ఇది తమ స్థలమని, తమ పొలం మీదుగా దారి లేదని ట్రాక్టర్ డ్రైవర్లతో గొడవకు దిగారు. ఈ విషయాన్ని ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లగా, గత కొన్ని సంవత్సరాలుగా అదే మార్గంలో ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయని, ట్రాక్టర్లను ఎందుకు అడ్డుకుంటున్నారని యూనియన్ అధ్యక్షుడు ప్రశ్నించిన సమయంలో, పై ఇద్దరు వ్యక్తులు ఆయనను కులం పేరుతో దూషించి, అసభ్య పదజాలంతో తిట్టి, ఇద్దరూ కలిసి చేతులతో కొట్టినట్లు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేయబడింది తేదీ 17-07-2026న ఉదయం సుమారు 07.30 గంటలకు, ఎక్కలదేవి మహేష్ మధు ఇద్దరూ కలిసి సముద్రలింగాపురం గ్రామం నుండి హనుమాన్ దేవాలయానికి వెళ్లే మట్టి రోడ్డును ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేసి, ఆ రహదారిని తమ పొలంలో కలుపుకొని, రైతులు, గ్రామస్థులు ట్రాక్టర్ల రాకపోకలను అడ్డుకున్నట్లు, అలాగే రహదారికి స్థలం కావాలంటే తమకు డబ్బులు చెల్లించాలని బెదిరిస్తు గ్రామస్థులను, ట్రాక్టర్ యజమానులను ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలను బెదిరిస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం పై ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకొని చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సముద్రలింగాపురం గ్రామంలో పై వ్యక్తుల వల్ల ఇబ్బందులకు గురైన ఇతర బాధితులు ఎవరైనా ఉంటే, వారు ధైర్యంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదును సమర్పించవచ్చు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాస్తవాలు నిర్ధారణ అయిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు

తెలంగాణ పత్రిక (సెప్టెంబర్ 06) (కల్వకుర్తి)



చారకొండ మండలంలోని గోకారం గ్రామపంచాయతీకి చెందిన పంజుగుల రాములమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత, సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు పరామర్శించారు. రాములమ్మ మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజుగుల పరుశరాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండల్ రషీద్, గజ్జె శ్రీను, వెంకటయ్య, శ్రీను, రవి, అల్లాజీ, మహేష్, కరుణాకర్, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, సాదిక్ అలీ, మల్లయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జూపల్లి భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండీ సిరాజ్, యువసేన సభ్యులు ప్రశాంత్ తదితరులు పాల్గొని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ముఖ్యమంత్రి నకిరేకల్ సభలో మాట్లాడిన మాటలను పూర్తిగా ఖండిస్తున్నాం

-బిఆర్ఎస్ మండల యువజన నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజున నకిరేకల్ సభలో మాట్లాడిన మాటలను పూర్తిగా ఖండిస్తున్నాం, సిరిసిల్ల సిద్దిపేట పైన దాడి చేస్తాము అని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలను బిఆర్ఎస్ యువజన పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.

**సిరిసిల్ల సిద్దిపేట అనేది భారతదేశంలో భాగం**

దండయాత్ర చేయడానికి ఇది పాకిస్తాన్ కాదని గుర్తు చేస్తా ఉన్నాం ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి చిల్లర మల్లరా మాటలు ఆ పదవికున్న విలువను తగ్గిస్తుందని గుర్తు ఎరగాలి సిరిసిల్లకు వచ్చే ముందు కొడంగల్ లో రాజీనామా చేసి వస్తే పదేళ్లలో సిరిసిల్లలో చేసినటువంటి అభివృద్ధి సిరిసిల్ల ప్రజలు బిఆర్ఎస్ నాయకులు నీకు దగ్గర ఉండి చూపిస్తారు నూతన కలెక్టరేట్ భవనాలు ఎస్పీ ఆఫీసు మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ అగ్రికల్చర్ కాలేజ్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్లు సిసి రోడ్లు ఏ ఇతర అభివృద్ధి నైనా చూపించడానికి మేము ముందున్నాము మీ 1000 రోజుల పాలలో మీరేం చేశారో ఒక్కటి చూపించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఎడబోయిన రత్నాకర్ చిట్టంపల్లి బిక్షపతి, ఇరిగి సందీప్, ఎగదండి అర్జున్, ఎగదండి రవి, గుండెలి కళ్యాణ్, ఎండి అస్మత్, పంగా బాలకృష్ణ, బండ రాజు, పిట్ల శ్రీధర్, బండి రాజు, శ్రీకాంత్, సుదర్శన్ తో పాటు యువ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు 420 హామీల వైఫల్యాలపై బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ

**బీరుపూర్, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):**

బీర్పూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీ.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్ల.కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కెసిఆర్ నాయకత్వం వర్ధిలాల్లి జై తెలంగాణ అంటూ నినదిస్తూ తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. మురికి కాల్వలు శుభ్రం చేసి చీపుర్లు చేతపట్టి వీధుల్లో రోడ్లను ఊడ్చి పిచ్చి మొక్కలను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని తన సొంత ఇంటి లాగా భావించి అభివృద్ధి చేస్తే



రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. గ్రామాలో ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ కేటాయించరని అరవై ఏళ్లలో ఎవరు చేయని అభివృద్ధినీ డంపింగ్ యార్డ్ వైకుంఠ ధామాలు పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు క్రీడ మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. కెసిఆర్ రైతు బిడ్డగా పెట్టుబడి సాయం కింద రైతుబంధు రైతుబీమా అమలు చేశారని గొర్రె కాపరులకు గొర్రెలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ



రేవంత్ రెడ్డి 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజులు అవుతున్న అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో హరిచరణ్ రావు, మసర్తి రమేష్, సుభాష్ యాదవ్, ముక్క శంకర్, కొల్ముల రమణ, గుడిసె జితేందర్ యాదవ్, లక్ష్మణ్ రావు, తేలు రాజు, బర్కాం మల్లేశం, బైరీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాలకే పరిమితమైన శంకుస్థాపనలు

**-ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

**గంభరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ పనులకు దాదాపు 494.90 కోట్ల రూపాయల మంజూరుతో తేదీ18. 7. 2017 నాడు శంకుస్థాపన చేయడం జరిగింది ఇప్పటి వరకు పనులు మాత్రం జరగడం లేదు చెరువును పూడ్చి పనులు మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్నట్లు కనబడుతుంది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తనయుడు స్థానిక ఎమ్మెల్యే తారక కల్వకుంట్ల తారక రామారావు సొంత నియోజకవర్గంలో పనులు నిలిచిపోవడం సిగ్గుచేటు



ప్రజా ధనాన్ని కాంట్రాక్టర్లు దోచుకోవడం పనులు నత్త నడకన జరగడానికి కారణం ఇక్కడి నాయకులే కారణం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులకు మినీ ట్యాంక్ బండ్ పనులు ఆగిపోవడం కనబడడం లేదా దానిపై స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదు?? మినీ ట్యాంక్ బండ్ మన ఊరు సమస్య ఊరు సమస్యను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసం ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేయాలి రాజకీయాలు ఈరోజు ఉంటాయి రేపు పోతాయి కానీ మన ప్రాంత అభివృద్ధి దశలోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఉన్నది ఇకనైనా మినీ ట్యాంక్ బండ్ పనులను త్వరలో చేపట్టి పనులు తొందరగా అయ్యే విధంగా చూడాలి ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే తారక రామారావుతో మాట్లాడి ప్రజల యొక్క మన్ననలు పొందవలసిన బాధ్యత మీ అందరి మీద ఉన్నది సదర్ కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు తొందరగా చేపట్టాలని ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యమే కాకుండా ఉద్యోగ అవకాషాలు కూడా ఉంటాయి

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

కరీంనగర్లోని బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియ ంలో జిల్లా స్థాయిలో 80 మంది బ్యాట్ మెంటన్ క్రీడా కారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ జార్జ్ విద్యాసంస్థల అధినేత ఫాతిమారెడ్డి ముఖ్య అతిథిగా కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని క్రీడలతోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయని క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని అలాగే క్రీడలు ఆడిన క్రీడాకారులు విద్యలో షార్ప్‌గా ఉంటారని తెలిపారు . అలాగే క్రీడాకారులు కష్టపడితేనే భవిష్యత్తు ఉంటుందని క్రీడలో పోటీతోపాటు స్నేహ భావం పెరుగుతుందని క్రీడల ద్వారా దేనినైనా జయించవచ్చని అన్నారు అనంతరం బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో



అతిథులుగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ మాస్టర్స్ బ్యాట్మెంటన్ అకాడమీ సెక్రటరీ రండి బాబు బ్యాట్మెంటన్ కోర్సులు హరీష్ రాధాకృష్ణ సురేందర్ కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ గుంటపల్లి స్వామి హాజరయ్యారు. కరీంనగర్ డిస్ట్రిక్ట్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ విజేతలు వేరే కరీంనగర్ జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలో 80 మంది క్రీడాకారులు పాల్గొనగా హోరా ఓరిగా జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో విన్నర్గా అండారు లెవెన్ గర్ల్స్ విభాగంలో రిషిక వేదశ్రీ గెలుపొందగా రన్నర్ గా సంజనా మరియు ఇందిరా జట్టు గెలుపొందారు అలాగే అండర్ 16 బాలికల విభాగంలో విన్నర్ గా ఆధ్యా వేదశ్రీ గెల్పొండగా రన్నర్ గా నందిని శ్రీహిత గెల్పొందినారు అండర్ 11 బాలుర విభాగంలో విన్నర్ గా విశాల్ ధ్రువాన్స్ గెలుపొందగా రన్నర్ గా విహాన్ మాన్వి కృష్ణ గెలుపొందారు అలాగే అండర్ 16 బాయ్స్ విభాగంలో విన్నర్ గా తేజస్ వేర్ కోవేట్ గెలపొందగా రన్నర్ గా భవనేత్ర శార్విక్ గెల్పొందారు. వీరికి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లారెడ్డి ఆల్ ఇండియా స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ గోల్డ్ సిల్వర్ మెడల్స్ తో పాటు బహుమతులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు.

# సంక్షేమ పాలనకు కాంగ్రెస్ చిరునామా





**-1000 రోజుల ప్రజా పాలన సంబరాలు ఘనంగా నిర్వహణ**

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక) :**

మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి.పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్కోడు సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల ఇందు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా ఆళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఆరు గ్యారంటీల ప్రాతిపదికగా ప్రజాక్షేమమే పరమావధిగా పరిపాలిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ తప్ప రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళలు, యువతులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం. దీనివల్ల మహిళలకు నెలకు దాదాపు రూ.3,000 పైగా ఆదా అవుతోంది.43 లక్షల కుటుంబాలకు రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్.53 లక్షలకు పైగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.దీనితో నెలకు రూ.1,000 నుండి రూ.1,500 వరకు కరెంట్ బిల్లుల భారం తగ్గింది.రైతుల కోసం రూ.2 లక్షల వరకు రుణమాఫీతో 25 లక్షలకు పైగా రైతు కుటుంబాలకు విముక్తి, వరి పంటకు రూ.500 బోనస్,ఉచిత విద్యుత్,రైతు బీమా.సొంతింటి కల కోసం మొదటి విడతగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,ప్రతి అర్హ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, 2.25 లక్షల కొత్త పింఛన్లు మంజూరు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా అభివృద్ధి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని వంద శాతం నెరవేర్చే వరకు విశ్రమించదని,రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక బంద్ తో ఇల్లంతకుంటలో నిర్మాణాలు బంద్

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక**



ఇల్లంతకుంట మండలంలో ఇసుక కొరతతో 33 గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సావనపల్లి రాకేష్ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మరుగుదొడ్డి కట్టాలన్నా, ఇల్లు కట్టాలన్నా ఇసుకే ప్రాణం, కానీ నెల రోజులుగా మండలంలో ఇసుక దొరకక అన్ని నిర్మాణాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**కేసీఆర్ హయాంలో ఇలా లేదే..**

గత ప్రభుత్వంలో రోజూ తహసీల్దార్ ఆఫీసులో పర్మిషన్ ఇచ్చి 200 ట్రాక్టర్లతో ఇసుక సరఫరా చేశారని, అప్పుడు ట్రిప్పు రూ.1400-2200 కి దొరికేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక అదే ట్రిప్పు రూ.3500పై అయినా దొరకడం లేదని, ఉన్నా బ్లాక్ లో అమ్ముతున్నారని ఆరోపించారు.అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఇసుకను అందుబాటులోకి తేవాలని, లేకుంటే 33 గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని రాకేష్ హెచ్చరించారు.

# జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఐ అడ్మిన్ కిరణ్ కుమార్ సస్పెండ్

**-డ్యూటీల కేటాయింపులో నిర్లక్ష్యం అవినీతి ఆరోపణలపై వేటు**

**జగిత్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ అడ్మిన్ కిరణ్ కుమార్ పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. గత కొంత కాలంగా సిబ్బందికి డ్యూటీల కేటాయింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు కిరణ్ కుమార్ పై వినిపిస్తున్నాయి. అంతే కాకుండ కొంత మంది సిబ్బందికి డ్యూటీలు ఇవ్వకుండ వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు కూడ తెరపైకి వచ్చాయని ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లడంతో విచారణ అనంతరం చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కిరణ్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు పరామర్శ



**కామారెడ్డి ,సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదిరే గోపాల్ రెడ్డి సోదరుడు కదిరే రమేష్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్ పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశాబోయిన శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, గొట్టిముక్కుల గ్రామ మాజీ అధ్యక్షుడు ఆసాని సంతోష్ రెడ్డి, శివశంకర్ ఉన్నారు.

# ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుర్తివాడ విద్యార్థుల ప్రతిభ

**పాపన్నపేట, సెప్టెంబర్ 06: (తెలంగాణ పత్రిక)**



గచ్చిబౌలి స్టేడియంలో టైకా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో కుర్తివాడ గ్రామానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. ఈ పోటీల్లో ముక్కుట్ల శ్రీనిక గోల్డ్ మెడల్, వేదశ్రీ సిల్వర్ మెడల్, గగన్ సిల్వర్ మెడల్, లతిక బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు ప్రముఖ సినీ నటుడు హీరో సుమన్ తల్వార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలను నాగేష్ మాస్టర్ ప్రధాన ఆర్గనైజర్‌గా పర్యవేక్షించగా, మణి మాస్టర్‌తో పాటు పలువురు కరాటే మాస్టర్లు పాల్గొన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి కుర్తివాడ గ్రామానికి, తమ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని నాగేష్ మాస్టర్ ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# అక్రమ ఇసుక రవాణా.. ట్రాక్టర్ పట్టివేత

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 6 తెలంగాణ పత్రిక

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామానికి చెందిన అనిల్ అనే వ్యక్తి శనివారం ఉదయం తన ట్రాక్టర్ లో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డాడు. విచారించగా అతని వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేవని తేలింది. దీంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి అనిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

-సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్



జగిత్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మెట్ పల్లి కోరుట్ల డివిజన్ మండలాలకు చెందిన నిరాధారణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల వారి కొడుకులు కూతుర్లు కోడళ్లను ఆదివారం పిలిపించి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు వృద్ధుల చట్టం వివరిస్తూ తల్లి దండ్రులను విస్మరిస్తే 3 నెలల జైలు శిక్ష పడే అవకాశం ఉందని వారి నుంచి పొందిన ఆస్తులను తిరిగి తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రులను పోషణ రక్షణ బాగోగులు మా బాధ్యతేనని అప్పిడేట్ సమర్పించగా వారు తీసుకెళ్లాలని కోరారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి.సీ హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావ్, గౌరిశెట్టి విశ్వనాథము, వెల్లుల ప్రకాష్ రావు, బొల్లం విజయ్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# బైక్ రవాణా వద్దు బస్సు రవాణా ముద్దు

-తాత్కాలిక మట్టి రోడ్డుపై బస్సు రవాణ కావాలి.. స్థానికులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లింగన్నపేట మధ్యలోని హై లెవెల్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగడంతో సదర్ కాంట్రాక్టర్ గతంలో తాత్కాలిక మట్టి రోడ్డు రవాణాను కల్పించారు కానీ ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో శుక్రవారం రోజున మళ్ళీ తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణలో భాగంగా సదర్ కాంట్రాక్టర్ పైపులు వేసి మట్టినీ పోసి రవాణా ప్రారంభించారు ఈ మట్టి రోడ్డు ద్విచక్ర వాహనాలకు పోవడానికి మాత్రమే పోయే విధంగా అవకాశం లభించింది చుట్టుపక్కల జిల్లాలకు మండలాలకు గ్రామాలకు వెళ్లే విధంగా బస్సు రవాణా కొనసాగించే విధంగా మట్టి పోసి రోడ్డును పునరుద్ధరించి బస్సులు నడిచే విధంగా సదర్ కాంట్రాక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుకుంటున్నారు లేనిచో మండల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు



# వనమంతా జనం..... వన దుర్గమ్మకు నీరాజనం

-వన దుర్గమ్మను దర్శించి తరించిన రించిన భక్తజనం..
-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరాలోపుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం

పాపన్నపేట, సెప్టెంబర్ 06:(తెలంగాణ పత్రిక)

ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం ఆలయం చుట్టూ పచ్చని చెట్లు గల గల పారే గంగమ్మ పరవళ్ళు.. ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నామనిపించే వాతావరణం.. ఇది ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయల భక్తులతో జనసంద్రమైంది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసాయి. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు.



జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యాం, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వన దుర్గమ్మ తల్లి అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

# దమ్మపేటలో ఘనంగా మువ్వా పుట్టిన రోజు వేడుకలు

దమ్మపేట, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

దమ్మపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు పుట్టినరోజు వేడుకలను స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద ఘనంగా అభిమానులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించారు. జై మువ్వా జై జై మువ్వా అంటూ నినాదాలు చేస్తూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ సందర్భంగా మువ్వా ప్రధాన అనుచరుడు రొయ్యల కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మాజీ చైర్మన్, ఎ.ఐ.సి.సి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నాయకుడు మువ్వా విజయబాబు అన్నా అంటే అభిమానుల కోసం, ప్రజల కోసం, ప్రజల ప్రయోజనాల కోసం, ఎంత దూరమైనా వచ్చి ఎంతటి కష్టమైనా ప్రజా సమస్యలను పరిష్కరిస్తారు అని కొనియాడారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, జమేదార్ బంజర్ సర్పంచ్ ఈశ్వరప్రగడ నాగభూషణం, పార్టీ మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు కాకా రమేష్, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు కేకు కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. తదనంతరం దమ్మపేట ఆరోవ వార్డు సభ్యులు పాసుగంటి లక్ష్మణ్ గౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని కేకు కట్ చేయించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి గోపి, రమేష్, అప్పారావు, గట్ల నాగరాజు, పెరుమళ్ళ కృష్ణమూర్తి, అన్నవరపు నాగేంద్రరావు, పర్సా రామేశ్వరరావు, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిష్టాత్మకంగా ఏర్పాటైన పనిచేయని నిఘా నేత్రాలు

-మరమ్మత్తులకు నోచుకోని వైనం
-కేసుల పరిష్కారంలో ఖాకీలకు ఇబ్బంది

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 06

టేక్మాల్ మండల వ్యాప్తంగా కాదులూరు, సాల్ోజి పల్లి, కుసంగి, గ్రామాల్లో నేరాల సంఖ్యను తగ్గించాలని ఆగమేఘాల మీద ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు నిరుపయోగంగా ఉండిపోయాయి.నేరాలు నియంత్రించాలనే ఉద్దేశ్యంతో మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రధానంగా పోలీసుల ప్రోద్భలంతో నేను సైతం కార్యక్రమాలతో పోలీసులు సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను





ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, కుల సంఘాల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన వారి ప్రోద్భలంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కానీ కెమెరాల వ్యవస్థ పూర్తిగా మూలనపడడంతో దాతలు చేసిన సహకారమంతా బూడిదలో పోసిన పన్నీరైందని గ్రామస్తులు వాపోతున్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులకు సమానం అన్న సూక్తిని పలు సందర్భాల్లో పోలీస్ అధికారులు వల్లించిన ఆచరణలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నిఘా వ్యవస్థ అంతా అస్తవ్యస్తంగా మారింది. టేక్మాల్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, వివిధ సంఘాల సహకారంతో పోలీసులు కొన్నేళ్ల క్రితం డబ్బులు సేకరణ చేశారు. ఆ డబ్బు సేకరణతో గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇకనైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నిఘా నేత్రాలను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# కుసంగి గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత?

-డీసీఎంలలో దర్జాగా కలప తరలింపు..
-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 06

టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో చెట్లను అనుమతులు లేకుండా నరికివేసి డీసీఎం వాహనంలో దర్జాగా లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పచ్చని చెట్లను యథేచ్ఛగా నరికివేసి కలపను తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెట్ల నరికివేత, కలప రవాణాకు అవసరమైన అనుమతులు



ఉన్నాయా? లేక అధికారుల కళ్లుగప్పి అక్రమంగా చెట్లను నరికి తరలిస్తున్నారా? అన్నది తేలాల్సి ఉంది. పగటి పూటే డీసీఎంలో కలపను లోడ్ చేస్తున్న పరిస్థితి ఉంటే సంబంధిత శాఖల పర్యవేక్షణ ఏ స్థాయిలో ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై అటవీ, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చెట్ల నరికివేతకు అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటారా? అధికారుల తనిఖీల్లో అసలు విషయం వెలుగులోకి వస్తుందా? అనేది వేచి చూడాలి. వివరణ టేక్మాల్ సెక్షన్ ఆఫీసర్ అన్వార్ గారికి తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఫోన్ చేయగా మీరు ఏమైనా పర్మిషన్ ఇచ్చారా సార్ దర్జాగా కట్టె డీసీఎం లో లోడ్ చేస్తున్నారు ఏమైనా యాక్షన్ తీసుకున్నారా అని అడుగుతే మీరు ఎవరికైతే కాల్ చేసి చెప్పారో వాళ్ళని అడుగు నాకేం తెలువది ఏదైనా ఉంటే రేపు మీతో మాట్లాడతా అని సానుకూలంగా స్పందించారు.

# లెక్కల మాస్టారి ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం

-కొడంగల్ సభలో హెచ్ఎం రామకిషన్ రావుపై ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రశంసలు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 06 (తెలంగాణ పత్రిక ):

పెద్దపల్లి జిల్లా బేగంపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లు రామకిషన్ రావు విద్యార్థులకు అందిస్తున్న విశిష్ట సేవలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న కొడంగల్ సభలో,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్వయంగా రామకిషన్ రావు చేసిన సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. రామకిషన్ రావు విద్యార్థులకు ఎంతో ప్రతిభావంతంగా గణితం బోధించడమే కాకుండా,వినూత్న కార్యక్రమాలతో



వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారని,పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆయన తన సొంత ఖర్చులతో మొదటిసారి విమాన ప్రయాణ అనుభవాన్ని కల్పించడంపై ప్రిన్సిపల్ సెక్రటరీ సభ ముఖంగా ప్రశంసలు కురిపించారు.రాష్ట్ర స్థాయి సభలో, ముఖ్యమంత్రి సమక్షంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాయుని సేవలను ప్రత్యేకంగా గుర్తుచేస్తూ అభినందించడం జిల్లాకే గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. రామకిషన్ రావు భవిష్యత్తులోనూ ఇటువంటి మరెన్నో ఉన్నత గౌరవాలు, పురస్కారాలు అందుకోవాలని పలువురు విద్యావేత్తలు,సహచర ఉపాధ్యాయులు, స్థానికులు ఆకాంక్షించారు. రామకిషన్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 6 ( తెలంగాణ పత్రిక ):**



విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా కృషి చేయాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ సొంత గ్రామం లో విద్యను అభ్యసించిన ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థుల కోరిక మేరకు పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న రామ్ రెడ్డి జిల్లా పరిధిలోని పాలు ప్రాంతాలను సందర్శించేందుకు విద్యార్థులను విహారయాత్రకు తీసుకువచ్చారు. ముందుగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో విద్యార్థులకు ఓపన్ హౌస్ పై సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, సుల్తానాబాద్ అదనపు ఎస్సై అశోక్ రెడ్డి లు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్, రైటర్ రూమ్, సీఐ విధులు నిర్వహించే ఛాంబర్ తో పాటు ఎస్సై విధులు నిర్వహించే ఛాంబర్ పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాలను విద్యార్థులకు చూపిస్తూ క్షుణ్ణంగా వివరించారు. అనంతరం నిందితులను ఉంచే గదుల తో పాటు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపిస్తూ వివరించారు. అనంతరం డిసిపి భూక్య రామ్ రెడ్డి విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో చూసిన వాటిపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు వివిధ ప్రశ్నలు వేయగా వాటికి సమాధానాలు ఇచ్చారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ, తమ సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమ పరిధిలోని వివిధ ప్రాంతాలపై అవగాహన కల్పించి డీసీపీ భూమా నాయక్ భూక్య సామాజిక సేవ సంస్థ శ్రీ సీతారాం నాయక్ తండ గర్జనపల్లి అధ్యక్షురాలు విజయ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు చిన్నతనం నుండి లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలు న్యాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు తమ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం, డిసిపి కార్యాలయం ఎన్టిపిసి లను సందర్శించడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగుల దాత' పూదరి దత్తాగౌడ్ కు ఘన సత్కారం

**-'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్' అవార్డు సొంతం**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 6( తెలంగాణ పత్రిక )**




మానవత్వమే పరమావధిగా,పేద ప్రజల కళ్లల్లో ఆనంద వెలుగులు నింపడమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ పూదరి దత్తాగౌడ్ ను అత్యుత్తమ పురస్కారం వరించింది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ చూపునిచ్చిన ఆయన అసమాన సామాజిక సేవలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆయనకు ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్' అవార్డును ప్రకటించింది.ఆదివారం రామగుండంలోని ఆర్.ఆర్ గార్డెన్స్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి,అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ, ఆపన్నులకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తనదైన చెరగని ముద్ర వేసిన దత్తాగౌడ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ పురస్కారం ఆయన సుదీర్ఘ సేవా ప్రస్థానానికి దక్కిన తగిన గుర్తింపు అని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో లయన్స్ ప్రముఖులు సింహా రాజు కోదండరాములు,దీపక్ భట్టాచార్య,మోర భద్రేశం, ఊదరి చంద్రమోహన్, కట్కూరి సత్యనారాయణ, బుద్ధార్తి సతీష్ కుమార్, వంగల రవీందర్ తదితరులు పాల్గొని దత్తాగౌడ్‌కు హృదయపూర్వక సేవాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఇనగాల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు





**-పేదలకు వస్త్రాల పంపిణీ.. అన్నదానం**

**ఆత్మకూర్: సెప్టెంబర్ 06,( తెలంగాణ పత్రిక):**

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలు, నిరుపేద కుటుంబాలకు వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, చింతపట్ల కిరణ్, మార్క రజనీకార్, కక్కెర్ల రాజు,పరికరాల వాసు, ఉడుత మహేందర్, మనగాని సాంబమూర్తి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఇనగాల వెంకటరామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఇనగాల వెంకటరామిరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. పేదలకు వస్త్రాల పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలి

**-పద్మశాలి కమ్యూనిటీ నీ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**

**-పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 6 ( తెలంగాణ పత్రిక )**



పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోట్ల సాగర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ స్థలంలో సమావేశమూ ఏర్పాటు చేయగా జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిప్ప భాస్కర్, స్వతంత్ర కుమార్, వడ్డేపల్లి నరేందర్ సమక్షంలో పెద్దపల్లి పట్టణ యువజన కమిటీ సమావేశం నిర్వహించి పెద్దపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో యువత అందరూ కలిసి ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ యువజన సంఘం అధ్యక్షుడిగా పులి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోర హరేందర్, ఉపాధ్యక్షులుగా ఆల్లె శివకుమార్, గుండేటి గణేష్, చిప్ప నరసయ్య, మెరుగు నరేష్ , బంక రాజేష్, కోశాధికారిగా గుండేటి అరుణ్, కార్యదర్శిగా గాదాసు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేముల సందీప్, అడిచర్ల ఆ ంజనేయులు, మిట్టపల్లి అభిషేక్, కార్య వర్గ సభ్యులనులను యువత అందరు కలిసి ఏకాభాటిపై ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం మూడేళ్లు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి కమ్యూనిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి పద్మశాలి కమ్యూనిటీ కి ఇంతవరకు స్థలాన్ని కేటాయించలేదని పేర్కొన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి అనంతరం హామీలను తుంగలో తొక్కడవే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడిచిన నియోజకవర్గంలో పద్మశాలి కమ్యూనిటీకి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడే నాయకులకు మద్దతు తెలుపుతామన్నారు. ప్రభుత్వం 52 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి వ్యక్తికి ఏలాంటి నిబంధనలు లేకుండా చేనేత పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నుకోబడిన నూతన కమిటీని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం, యువజన సంఘం, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026



**తెలంగాణ పత్రిక సిరిసిల్ల పెద్దూర్, సెప్టెంబర్ 09:**

ఎంపీహెచ్ఎస్ (MPHS) పెద్దూర్ పాఠశాలలో సేవలందిస్తున్న శ్రీమతి చక్రవర్తుల రమాదేవి ప్రతిష్ఠాత్మకమైన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026ను అందుకున్నారు విద్యార్థుల అభ్యున్నతికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఆమె అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలకు గాను ఈ గౌరవం దక్కింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, ప్రజాప్రతినిధులు మరియు డీఈవో సిబ్బంది సమక్షంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఒక ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన కృషికి ఈ అవార్డు లభించడం పెద్దూర్ పాఠశాలతో పాటు స్థానికంగా ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె సేవలు మరెందరో విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని, మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## పాపన్నపేటలో ప్రభుత్వ పాఠశాలకు భూమి పూజ



**పాపన్నపేట,సెప్టెంబర్ 06:(తెలంగాణ పత్రిక)**

రాష్ట్రపతి అవార్డు గ్రహీత కీర్తిశేషులు మన్నే శ్వరయ్య,మన్నే శాంతమ్మ గార్ల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ ఉపేందర్ మన్నె కోడలు వందన మన్నె ఆర్థిక సహకారంతో నిర్మితమవుతున్న మెదక్ జిల్లా,పాపన్నపేట ప్రభుత్వ పాఠశాలకు ఆదివారం రోజు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం పేట్ నరేందర్ గౌడ్, మల్లశీపేట మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం, మాజీ ఉపసర్పంచ్ ఖలీమ్, పాఠశాల చైర్మన్ శ్రీరాం భవాని,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, సిబ్బంది, నాల్గవ తరగతి ఉద్యోగులు ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు జయవర్ధన్, శ్రీమన్నె ఈశ్వరయ్య, మన్నె శాంతమ్మ ట్రస్ట్ సభ్యులు కైలాస రాజేశ్వర్ గుప్త,నాయకులు సుంకరి కిష్టయ్య ,ముశెట్టి కిష్టయ్య పూర్వ అధ్యాపకులు టప్ప రాములు గ్రామ ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## దరూర్ ఇంటి దొంగతనం కేసు నమోదు దర్యాప్తు ముమ్మరం

**జగిత్యాల, సెప్టెంబర్ 6 (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ గ్రామానికి చెందిన నాగిశెట్టి రేవతి భర్త భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంటి దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఫిర్యాదుదారు రేవతి తన కుమారుడు విష్ణురాఘవ్ తల్లి చేని వెంకవ్వతో కలిసి ధరూర్ గ్రామంలో నివసిస్తున్నారు. రేవతి ఇటిక్యాల గ్రామంలోని బంధువుల దినకర్మకు వెల్లింది ఆమె కుమారుడు విష్ణురాఘవ్ నేరెళ్ల గ్రామం వివాహనికి వెళ్లారు. అనంతరం రేవతి తల్లి చేని వెంకవ్వ ఇంటికి తాళం వేసి ఇటిక్యాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లో పరిశీలించగా సుమారు 6 గ్రాముల బంగారు చెవి కమ్మలు, సుమారు 3 గ్రాముల బంగారు ఉంగరాలు, సుమారు ఒక తులం వెండి బ్రాస్లెట్, రియల్ మీ సి 51 సెల్‌ఫోన్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్స్ స్క్వాడ్ తో సహా నేర స్థలాన్ని సందర్శించి నిందితులను గుర్తించి పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లె సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండ జాగ్రత్తలు తీసుకోవాలని పొరుగు వారికి సమాచారం ఇవ్వాలని వీలైన చోట్ల సీసీటీవీ కెమెరాలు నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం

-టీఆర్ఎస్ నాయకులు లోపలి శ్రీనివాసరావు



కామారెడ్డి, సెప్టెంబర్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలలో అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ సర్పంచ్ల సంక్షేమ సంఘం కార్యదర్శి కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లో పల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం సంగమేశ్వర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందజేసిన గ్యారంటీ కార్డులు ప్రదర్శిస్తూ 420 గ్యారంటీలని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడమే కానీ ఇచ్చిన ఆమెను చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తగట్టు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు, మండల రజక సంఘం అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా..

తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు. గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. "అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు" అని గుర్తుచేశారు. అదేవిధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. "2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది" అని ఆయన పేర్కొన్నారు. తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. "మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్-19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి 'ఇక భారత్ నిలబడదు' అని అన్నారు.

# చింతగుట్టలో వెలుగులోకి ఆసక్తికరమైన ఆనవాళ్లు







**శ్రీరాముడు--లక్ష్మణుడి సంచారానికి సంబంధించినవిగా భావిస్తున్న గుర్తులు**

**నాలుగో రోజు వైభవంగా సర్వసూక్త--గరుడ మహామన్యుసూక్త యాగం**

**నేడు మహా పూర్ణాహుతి.. భారీ ఏర్పాట్లు**

నంగునూరు, సెప్టెంబర్ 6(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాషగూడెం, కోనాయిపల్లి, కొండపాక మండలం బందారం శివారులో తిమ్మాయిపల్లి పంచాయతీ పరిధిలో అంజనాద్రిలోని శ్రీ చింతగుట్ట గరుడాంజనేయ క్షేత్రం మరోసారి చర్చనీయాంశంగా మారింది. క్షేత్రంలో వెలుగులోకి వచ్చిన కొన్ని ఆసక్తికరమైన ఆనవాళ్లు భక్తుల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి. అవి శ్రీరాముడు,లక్ష్మణుడి సంచారానికి సంబంధించినవిగా భావిస్తున్నట్లు వేద పండితులు తెలిపారు.అయితే వాటి చారిత్రక ప్రామాణికతను నిర్ధారించాల్సి ఉంది. పురావస్తు నిపుణులతో శాస్త్రీయంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

**ఆసక్తి రేపుతున్న ఆనవాళ్లు**

యాగ కార్యక్రమాల సందర్భంగా క్షేత్రంలోని పురాతన విశేషాలను పరిశీలించారు. ఈ క్రమంలో కొన్ని ప్రత్యేకమైన ఆనవాళ్లు కనిపించినట్లు వేద పండితుడు సాయి గణేష్ శర్మ అవధాని తెలిపారు.ఎస్థానికంగా కొనసాగుతున్న విశ్వాసాలు కూడా ఈ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఆపాదిస్తున్నాయి. చింత గుట్ట ప్రాంతానికి ఉన్న పురాతన నేపథ్యం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రామాయణ కాలంలో శ్రీరాముడు, లక్ష్మణుడు ఈ ప్రాంతంలో సంచరించారని స్థానికులు విశ్వసిస్తున్నారు. తాజాగా గుర్తించిన ఆనవాళ్లతో ఈ నమ్మకానికి మరింత ప్రాచుర్యం లభిస్తోంది. అయితే విశ్వాసం వేరు చారిత్రక ఆధారం వేరు. అందువల్ల ఆనవాళ్లపై శాస్త్రీయ పరిశోధన అవసరమని భక్తులు పేర్కొంటున్నారు.

**నాలుగో రోజు వైభవంగా యాగం**

చింతగుట్ట క్షేత్రంలో నిర్వహిస్తున్న అహోరాత్ర సర్వసూక్త--గరుడ మహామన్యుసూక్త యాగం నాలుగో రోజుకు చేరింది. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు జరిగాయి. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రాల ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. హోమాగ్నుల వెలుగులతో క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సర్వసూక్త పారాయణం చేశారు. గరుడ మహామన్యుసూక్త పారాయణం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక ఆరాధనలు చేపట్టారు. యాగాన్ని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**నేడు మహా పూర్ణాహుతి**

ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న యాగం సెప్టెంబర్ 7 వ తేదీన ముగియనుంది. చివరి రోజు మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్ణాహుతికి ముందు ప్రత్యేక పూజలు జరుగుతాయి. హోమాలు, వేద పారాయణాలు కొనసాగుతాయి. అనంతరం శాస్త్రోక్తంగా మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. యాగం చివరి రోజు జరిగే మహా



పూర్ణాహుతికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆలయ ధర్మకర్త నర్మద రవీంద్ర ప్రసాద్ దంపతులు పిలుపునిచ్చారు. చింత గుట్ట క్షేత్ర ఆధ్యాత్మిక విశేషాలను తెలుసుకోవాలని కోరా రు. మహా పూర్ణాహుతిని దర్శించాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

**చరిత్రపై పెరుగుతున్న ఆసక్తి**

చింత గుట్ట గరుడాంజనేయ క్షేత్రానికి పురాతన నేపథ్యం ఉందని స్థానికులు చెబుతున్నారు. క్షేత్రానికి సంబంధించి అనేక ఆధ్యాత్మిక విశేషాలు ప్రచారంలో ఉన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఆనవాళ్లు ఈ చర్చకు మరింత ఊతమిస్తున్నాయి. ఆనవాళ్లపై పూర్తి స్థాయిలో పరిశోధన జరగాలని భక్తులు కోరుతున్నారు.పురావస్తు నిపుణులు పరిశీలించాలని సూచిస్తున్నారు. క్షేత్ర చరిత్రను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు. క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆధ్యాత్మికతకు నిలయంగా ఉన్న చింతగుట్ట..ఇప్పుడు పురాతన ఆనవాళ్లతో మరింత ఆసక్తిని రేపుతోంది.

# సిరిసిల్ల.. సిద్దిపేట.. ప్రత్యర్థుల గడపలోనే రేవంత్ పొలిటికల్ పోరు! కేటీఆర్ ..హరీష్ రావు..

-కోటలను లక్ష్యంగా చేసుకున్న కాంగ్రెస్ వ్యూహం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి.

సెప్టెంబర్ చివరి వారంలో సిరిసిల్ల సభ ద్వారా రాజకీయ సమరానికి మళ్లీ తెర.! నకిరేకల్ బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ తెలంగాణ రాజకీయ రంగంలో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రతిపక్ష దీ=వా నాయకుల విమర్శలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఆయన, ఈ నెల చివరి నాటికి దీ=వా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సొంత నియోజకవర్గమైన సిరిసిల్లకు వస్తున్నానని, రాజకీయంగా అన్ని విషయాలనూ అక్కడే తేల్చుకుందామని బహిరంగంగా ప్రకటించడం గమనార్హం. కేవలం సిరిసిల్లతోనే ఆగకుండా, ఆ తర్వాత సిద్దిపేటలోనూ సభ ఏర్పాటు చేసి BRS బలాన్ని తుత్తునియలు చేస్తామని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం వెనుక పక్కా వ్యూహాత్మక చదరంగం దాగి ఉంది. గత పదేళ్లుగా దీ=వా పార్టీకి ప్రధాన కోటలుగా మారిన సిరిసిల్ల (కేటీఆర్), సిద్దిపేట



(హరీష్ రావు) నియోజకవర్గాల్లో నేరుగా తొడగొట్టడం ద్వారా ప్రత్యర్థి పార్టీ అత్యున్నత నాయకత్వంలో ఆందోళన రేకెత్తించడమే కాకుండా, వారిని సొంత క్షేత్రాల పరిరక్షణలోనే బిజీగా ఉంచాలనేది కాంగ్రెస్ ప్రధాన ప్రణాళికగా కనిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి BRS నేతలు రోజువారీగా చేస్తున్న తీవ్ర విమర్శలను కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం చేయకుండా, నేరుగా వారి స్థానాలకే వెళ్లి ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం ద్వారా కాంగ్రెస్ శ్రేణులలో అత్యున్నత ఉత్సాహాన్ని నింపవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ముఖ్యంగా కేటీఆర్, హరీష్ రావుల రాజకీయ వైఖరిని, అసెంబ్లీ సభలలో వారి ప్రతిస్పందనను ప్రశ్నిస్తూనే, ఆ స్థానాల్లో స్వయంగా సీఎం పర్యటించి సంక్షేమ పథకాల విస్తరణ మరియు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. దీని ద్వారా ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలమైన పునాదులను ఏర్పాటు చేసుకోవడం, అదే సమయంలో BRS పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంక్‌గా ఉన్న స్థానాల్లో గులాబీ జెండా బలాన్ని దెబ్బతీయడం రేవంత్ రెడ్డి అసలు నమూనా. సెప్టెంబర్ ఆఖరున సిరిసిల్ల వేదికగా జరగబోయే ఈ బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనానికి తెరలేపడం ఖాయంగా కనిపిస్తోంది.!

# కోట్ర గ్రామంలో పోచమ్మ--పోతురాజు బోనాలు

-నిర్వహకులు బాదేపల్లి సాయిలు గౌడ్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

సెప్టెంబర్ 06





వెల్దండ మండలం కోట్ర గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి, పోతురాజు బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. బోనాల ఉత్సవాల్లో పోతురాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పోతురాజు వేషధారణతో ముస్తాబు చేశారు డప్పు చప్పుళ్లతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు నిర్వాకులు బాదే పల్లి సాయిలు గౌడ్ , గ్రామ సర్పంచ్ శారద చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉపసర్పంచ్ అన్నమ్మ రాములు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు,.

# ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నేతృత్వంలో భారీ ఆటో ర్యాలీ

తెలంగాణ పత్రిక ,ఎల్బీనగర్, సెప్టెంబర్ 6:

ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు చేపట్టిన ఈ పోరుబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని బాబు కాంప్లెక్స్ నుంచి చైతన్యపురి వరకు ఆటో కార్మికుల మద్దతుగా ఈ ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆటో కార్మికులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించు కుంటున్న కార్మికులపై భారం పెంచకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన ప్రధానంగా నాలుగు డిమాండ్లు లేవనెత్తారు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి; వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి; సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి; హామీలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటిం చాలి. అనంతరం సుధీర్‌రెడ్డి స్వయంగా ఆటో నడుపుతూ భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు జిన్నారం విఠల్‌రెడ్డి, కొప్పుల విఠల్‌రెడ్డి, పద్మ నాయక్, డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, లింగాల రాహుల్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వప్రేమ్ కుమార్, శివ ప్రకాష్‌తోపాటు పలువురు ఆటో కార్మికులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కాంగ్రెస్ పాలన 2040 వరకు కొనసాగుతుంది: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా

**-బీఆర్ఎస్, బీజేపీలపై తీవ్ర విమర్శలు...**
**కేసీఆర్ రాజీనామాకు పిలుపు**

తెలంగాణ పత్రిక హైదరాబాద్, సెప్టెంబర్ 6:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో పద్నాలుగేళ్ల పాటు, అంటే 2040 వరకు అధికారంలో కొనసాగు తుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న ఆయన, కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు వంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తమ పోరాటాలు కొనసాగు తున్నాయని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. తమ వెయ్యి రోజుల పాలనకు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనకు మధ్య తేడాపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించిన ఆయన, ఆ సవాలును ఎదుర్కొనే ధైర్యం బీఆర్ఎస్ నేతలకు ఉందా అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేరుకుపోయిన అప్పులను భరిస్తూనే, పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, దేశంలో మరెక్కడా లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మహేశ్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, విద్యావంతుడైనప్పటికీ సంస్కారవంతంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, జ్యోతిబా ఫూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులకు గౌరవం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు.కేసీఆర్‌పై కూడా ఆయన నేరుగా విమర్శలు గుప్పించారు. తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసమే



కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. చేతకాకపోతే పదవి నుంచి తప్పుకోవాలని హితవు పలికారు.చివరగా, తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తే అవకాశమే లేదని వ్యాఖ్యానిస్తూ, రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఆలేరు ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్టు

**-ప్రాజెక్టు పనులను ప్రారంభించిన**
**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 యాదాద్రి భువనగిరి:

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్లలో నిర్మించబోయే రిజర్వాయర్ తో ఆలేరు నియోజకవర్గంలోని సాగునీటి కొరతను అధిగమిస్తామని ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 60 ఎకరాలకు నీరందుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణం పనులను ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అలేరు ప్రాంతం 58,687 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం 15వ ప్యాకేజీ ద్వారా 1.41 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ ను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలమై కరువు ఛాయలు తొలగిపోతా యన్నారు. ప్రభుత్వం రూ 574.56 కోట్లు కేటాయించగా రూ. 208.56 కోట్లు భూ నిర్వాసితుల పరిహారం, ఇతర రుసుములు పోను రూ. 366 కోట్లతో ప్రాజెక్టు నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే వ్యవసా యానికి మరింత ఊతం లభిస్తుందన్నారు. వర్షాధారిత సాగుపై ఆధారపడుతున్న రైతులకు ప్రాజెక్టు ద్వారా సాగునీటి సౌకర్యం మెరుగవు తుందన్నారు. ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం పనులకు సీఎం సంకల్పం తోడైనందున విప్ రిజర్వాయర్ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు విప్ వివరిం చారు. త్వరగా రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించి వ్యవసాయాన్ని ఆదుకోవాలని రైతులు, ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్, రెడ్డి,గ్రామ సర్పంచ్ రాములు, ఆత్మ కమిటీ చైర్మన్ సుధాకర్, ఇరిగేషన్ ఈడీ,అధికారులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ప్రాజెక్ట్ వద్దకు ఎమ్మెల్యే ర్యాలీగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, జెసిపికి పూజలు చేసి స్వయంగా జెసిపి నడిపి పనులను ప్రారంభించారు.



## మృతుని కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆర్థిక చేయూత



తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 06, నాగార్జునసాగర్ టౌన్:

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బత్తుల సైదులు కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ నెల 5న నెల్లికల్లు క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన బత్తుల సైదులు మృతి చెందారు. విషయం తెలుసుకున్న దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె. బషీర్ మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పనిసరిగా కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు, వారి కుటుంబాలకు సంక్షేమ బోర్డు అండగా నిలుస్తుందని తెలిపారు. బత్తుల సైదులు కుటుంబానికి సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అందేలా కృషి చేస్తామని చెప్పారు. కార్మికులు విధులు నిర్వహించే సమయంలో, అలాగే వాహనాలు నడిపేటప్పుడు ప్రభుత్వ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బత్తుల గోవింద్, మాజీ అధ్యక్షుడు గుజ్జుల కొండలు, కోశాధికారి గుజ్జుల వెంకటేశ్వర్లు, బండారు రోశయ్య, అంజి, గడ్డమీద రవి, దాసరి హనుమంతు, డి. కృష్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం రైల్వే స్టేషన్ పరిధిలో ఘనంగా మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం



అశ్వాపురం: అశ్వాపురం పరిధిలోని రైల్వే స్టేషన్‌లో గ్రీన్ ప్లాంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులు కలిసి ఏర్పాటు చేసుకున్న సంస్థ ద్వారా మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వాపురం గ్రామ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ గారు, ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాశ్ రావు గారు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దాదాపు 1,000 మొక్కలను నాటడం జరిగింది. మొక్కలకు నీటి సౌకర్యం కల్పించేందుకు అశ్వాపురం గ్రామపంచాయతీ తరఫున 5,000 లీటర్ల నీటి సామర్థ్యం గల ట్యాంకర్‌ను అందించడం జరిగింది. నాటిన మొక్కలను సంరక్షించేందుకు గ్రామపం చాయతీ సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ గారు మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు గ్రీన్ ప్లాంట్ స్వచ్ఛంద సంస్థగా ఏర్పడి పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉప సర్పంచ్ తుల్లూరి ప్రకాశ్ రావు మాట్లాడుతూ, పచ్చదనం పెంపొంది ంచేందుకు రైల్వే ఉద్యోగులు చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో AO రాజేంద్ర బాబు , AI పాషా , TI రమ బ్లాక్ , గ్రీన్ ప్లాంట్ సభ్యులు రమేష్, వేణు , రామ్మూర్తి మరియు వారి కుటుంబ సభ్యులు, అశ్వాపురం రైల్వే స్టేషన్ మాస్టర్ గౌతమ్, మనీష్, అలాగే గ్రామపం చాయతీ సిబ్బంది, రైల్వే ఉద్యోగులు పాల్గొన్నారు.

## చిరకాల వాంఛకు - ట్రైల్ రాన్ తీరనున్న తుమ్మల చెరువు రైతుల చిరకాల వాంఛ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం



పాయం వెంకటేశ్వర్లు కృషితో గోదావరి జలాలకు మార్గం.

అశ్వాపురం: తుమ్మల చెరువు రైతుల చిరకాల సాగునీటి కల సాకారం కానుంది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషితో మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను తుమ్మల చెరువుకు తరలించే ప్రక్రియకు అడుగులు పడ్డాయి. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించి ట్రయల్ రన్ చేపట్టారు. గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరితే ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగి, పంటల సాగుకు ఎంతో ప్రయోజనం కలగనుంది. “గోదావరి జలాలతో తుమ్మల చెరువు రైతుల పొలాల్లో ఇక పచ్చదనం పరవళ్లు తొక్కాలి” అన్నదే రైతుల ఆకాంక్షకు తొలి అడుగు పడింది.

# పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలి

**-పద్మశాలి కమ్యూనిటీ నీ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**
**-పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 6 పెద్దపల్లి, ప్రతినిధి

పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోట్ల సాగర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ స్థలంలో సమావేశమూ ఏర్పాటు చేయగా జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిప్ప భాస్కర్, స్వతంత్ర కుమార్, వడ్డేపల్లి నరేందర్ సమక్షంలో పెద్దపల్లి పట్టణ యువజన కమిటీ సమావేశం నిర్వహించి పెద్దపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో యువత అందరూ కలిసి ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ యువజన సంఘం అధ్యక్షుడిగా పులి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోర హరేందర్, ఉపాధ్యక్షులుగా ఆల్లె శివకుమార్, గుండేటి గణేష్, చిప్ప నరసయ్య, మెరుగు నరేష్ , బంక రాజేష్, కోశాధికారిగా గుండే టి అరుణ్, కార్యదర్శిగా గాదాసు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేముల సందీప్, అడిచర్ల ఆంజనేయులు, మిట్టపల్లి అభిషేక్, కార్య వర్గ సభ్యుల నులను యువత అందరు కలిసి ఏకాభిప్రాయాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం మూడేళ్లు అధికా రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి కమ్యూనిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నా రు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి పద్మశాలి కమ్యూనిటీ కి ఇంతవరకు స్థలాన్ని కేటాయి ంచలేదని పేర్కొన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి అనంతరం హామీలను తుంగలో తొక్కడవే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటై



మూడేళ్లు గడిచిన నియోజకవర్గంలో పద్మశాలి కమ్యూనిటీకి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీల అభ్యున్నతికి అభివృద్ధికి పాటు పడే నాయకులకు మద్దతు తెలుపుతామన్నారు. ప్రభు త్వం 52 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి వ్యక్తికి ఏలాంటి నిబంధనలు లేకుండా చేనేత పింఛన్ అందిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నుకోబడిన నూతన కమిటీని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం, యువజన సంఘం,పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్‌లో అవికా గోర్‌కు వింత అనుభవం

# దాడి అనుకుని కంగారుపడిన విదేశీయులు!

బాలికా వధు (తెలుగులో చిన్నారి పెళ్లికూతురు) సీరియల్‌తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు దగ్గరై, సినీ నటిగానూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్‌కు ఎయిర్‌పోర్ట్‌లో ఓ సరదా సంఘటన ఎదురైంది. తనను కలిసేం దుకు వచ్చిన అభిమాను లను చూసి, కొందరు విదేశీయులు ఆమెపై దాడి జరుగుతోందేమోనని భయపడ్డారు. ఈ ఆసక్తిక రమైన విషయాన్ని అవికా స్వయంగా తన ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో పంచుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న అవికా వద్దకు ముగ్గు రు యువతులు వచ్చారు. ఆమెతో సెల్ఫీలు దిగడమే కాకుండా, ఆమె నటన తమ జీవితాలపై ఎంతటి ప్రభావం చూపిందో వివరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. వారి మాటలకు అవికా ఎంతో ఆనందించారు. అయితే, ఇదే సమయంలో అక్కడు న్న కొందరు యూరోపి యన్లు మాత్రం ఈ అభిమా నాన్ని చూసి కంగారు పడ్డారు. ఎవరో అమ్మాయిపై దాడి చేస్తున్నారని భావించి ఆందోళన చెందారు. ఈ ఘటనపై అవికా తన పోస్ట్‌లో స్పందిస్తూ, “ఈ రోజు ఎయిర్‌పోర్ట్‌లో ముగ్గురు అమ్మాయిలు నన్ను కలిసి, ఇన్నేళ్లుగా నేను ఏం సంపాదిం చుకున్నానో గుర్తుచేశారు. పదేళ్ల వయసు నుంచి నన్ను చాలా మంది ఫొటోలు తీస్తుంటారు. కానీ వారు కేవలం సెల్ఫీలు దిగడమే కాకుండా, నా నటన, నా కళ పట్ల వారికి ఉన్న గౌరవాన్ని తెలిపారు. ఇది నా మనసును తాకింది. ఈ ప్రేమ, గుర్తింపు కోసమే మేం నటులుగా కష్టపడతాం” అని రాసుకొచ్చారు. అదే పోస్ట్‌లో ఆమె సరదాగా, “ఈ హడావుడిలో నాపై దాడి జరుగుతోందని భయపడిన యూరోపి యన్లకు అసలు విషయం ఈ పోస్ట్ ద్వారా వివరిస్తున్నాను” అని పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా, అవికా గోర్ ఇటీవల స్టంట్ ఆధారిత రియాలిటీ షో “ఖత్రోన్ కే ఖిలాడీ 15” నుంచి ఎలిమినేట్ అయ్యారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఓరీతో జరిగిన ఓ స్టంట్‌లో ఓడిపోయి ఆమె షో నుంచి నిష్క్రమించారు.



## నా కెరీర్ నాశనం చేసినవారి పతనం చూస్తా: బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా

బాలీవుడ్ నటి, మాజీ మిస్ ఇండియా యూనివర్స్ తనూశ్రీ దత్తా సోషల్ మీడియాలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జీవితంలో కష్టాలకు, కెరీర్‌లో ఎదుగుదలకు అడ్డుపడిన వారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టారు. కర్మ సిద్ధాంతాన్ని ప్రస్తావిస్తూ, తనకు అన్యాయం చేసిన వారు తప్పకుండా పర్యవసానాలు ఎదుర్కొంటారని, వారి పతనాన్ని తాను కళ్లారా చూస్తానని పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఏముందంటే..‘నన్ను నా సహజ మార్గం నుంచి పక్కకు తప్పించి, బాధపెట్టిన వారికి చెబుతున్నా. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలు మళ్లీ అద్భుతంగా పుంజుకుంటాయి. నా తప్పు లేకుండా నన్ను బాధించిన ప్రతి ఒక్కరి పతనాన్ని నేను చూస్తాను” అని తనూశ్రీ రాసుకొచ్చారు. “కర్మ చక్రాలు తిరుగుతున్నాయి. రాబోయే కాలం నాది. నాపై కుట్రలు పన్ని, నన్ను మానసికంగా హింసించి, నాపై నిఘా పెట్టి దాడి చేసిన ఆ దుర్మార్గులు భయంకరమైన శక్తుల చేతిలో చిక్కి శాశ్వతంగా వేధింపులకు గురవుతారు. వాళ్లు చేసిన పాపాలకు వాళ్లే పశ్చాత్తాపపడతారు. వాళ్ల జీవితాలు వాళ్ల కళ్ల ముందే నాశనమవుతాయి” అంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు.



# ‘అంతా రాములోరు చూసుకుంటారు’

# ఆసక్తి రేపుతున్న సంగీత్ శోభన్ కొత్త చిత్రం టైటిల్




విభిన్నమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న యంగ్ హీరో సంగీత్ శోభన్, ఇప్పుడు మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారు. ఆయన కథానాయకుడిగా, మాలీవుడ్ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తున్న కొత్త సినిమా టైటిల్‌ను చిత్రబృందం తాజాగా ప్రకటిం చింది. అందమైన గోదావరి నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు ‘అంతా రాము లోరు చూసుకుంటారు’ అనే వినూత్నమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ ‘మారుతి’ అనే పాత్రలో, అనస్వర రాజన్ ‘శిరీష’ అనే పాత్రలో కనిపించనున్నారు. అయితే, ఈ చిత్రాన్ని ‘నాట్ ఏ లవ్ స్టోరీ’ అంటూ ప్రమోట్ చేస్తుండటం విశేషం. టైటిల్ వీడియోలో వీరిద్దరి మధ్య జరిగే సంభాషణను బట్టి ఇది సాధారణ ప్రేమకథ కాదని, వారి ప్రయాణంలో ప్రత్యేకమైన మలుపులు ఉంటాయని తెలుస్తోంది. గోదావరి అందాలు, పల్లెటూరి వాతావరణం, సహజమైన భావోద్వేగాల కలబోతగా ఈ ఫీల్‌గుడ్ కథను తీర్చిదిద్దుతున్నట్లు మేకర్స్ తెలిపారు. పాత్రల మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ‘కుమారి 21ఖీ’ వంటి విజయవంతమైన చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న పల్నాటి సూర్య ప్రతాప్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన మార్క్ ఈ చిత్రంపై స్పష్టంగా కనిపిస్తుందని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు. ఇక ఈ అందమైన కథకు ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్ వీడియోలో ఆయన అందించిన మెలోడీ సంగీత ప్రియు లను ఆకట్టుకుంది. గోదావరి నేపథ్యంలో సాగే ఫీల్‌గుడ్ కథలకు సంగీతం ప్రాణం పోస్తుంది కాబట్టి, మిక్కీ జే మేయర్ సంగీతం సినిమాకు పెద్ద బలంగా నిలవ నుంది. ఈ చిత్రం లో రావు రమేశ్, రోహిణి, రఘు బాబు, అలీ, ఝాన్సీ, వినోద్ కుమార్, శివ నారా యణ, శ్రీలక్ష్మి వంటి సీనియర్ నటీన టులుకీలక పాత్రలు పోషిస్తున్నారు.




Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143